f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
13-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 158
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, మంగళవారం, తిథి : దశమి ఉ.09.29 వరకు, నక్షత్రం: రేవతి , మ : 01.32 వరకు, వర్జ్యం: ఉ.09.39-11.15 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.21-09.13 వరకు, రాహుకాలం: మ.03.31-05.09 వరకు

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



అధైర్య పడొద్దు.. అండగా ఉంటానని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎం వైయస్ జగన్ భరోసా కల్పించారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న బాధితులతో బాధితులు తమకు ఆరోగ్య పరంగా, ఆర్థిక పరంగా ఆదుకోవాలని ముఖ్య మంత్రిని వేడుకొన్నారు.

# పేదింటి పిల్లలు ప్రపంచాన్ని ఏలాలి



### మన విద్యార్థులు మెరుగ్గా రాణించేలా ఆధునిక చదువులు: సీఎం జగన్



జగనన్న విద్యాకానుక ప్రారంభం

పిల్లల బంగారు భవిష్యత్తు కోసం విద్యా వ్యవస్థలో కీలక సంస్కరణలు చేశాం

పిల్లలకు ఆల్ ది బెస్ట్ చెప్పిన సీఎం జగన్

చంద్రబాబు తీరుపై ఘాటు విమర్శలు

14 ఏళ్ల తరవాత మళ్లీ పథకాలంటూ మోసానికి సిద్ధం

అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు జగన్ హెచ్చరిక

వివరాలు.. 2లో



## ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

2

ప్రధాని మోడీ హైలెవల్ మీటింగ్..

బిపర్జోయ్ తుఫాన్‌ను ఎదుర్కొనే దానిపై సమీక్ష

## బైక్‌టాక్సీ సంస్థలకు సుప్రీం షాక్

సర్వీసుల అనుమతిని రద్దు చేసిన సుప్రీం

నాన్ ట్రాన్స్‌పోర్ట్ టాక్సీలను నడపరాదంటూ ఆదేశాలు జారీ





వివరాలు.. 2లో



## చైనా ఇది తగునా..

భారత్ విషయంలో మరో చెత్త నిర్ణయం!



## బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదు

పెద్ద పెద్ద హామీలివ్వడం, వాటిని గాలికి వదిలేయడం పరిపాటైంది

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

నర్మదా పూజలో పాల్గొన్న ప్రియాంకా వాద్రా

2

## పవన్ మళ్లీ ప్రజల్లోకి..

ఏపీ శ్రేయస్సు కోరుతూ పవన్ యాగం

జనసేన కార్యాలయంలో పండగవాతావరణం

మామిడి తోరణాలు, పూలహారాలు, అరటిచెట్లు, రంగవల్లుల అలంకరణతో యాగశాల అలంకరణ

పవన్ ఒక్కడే కాదు, జనసేన ఆపరేషన్స్ అన్నీ మంగళగిరి నుంచే జరగనున్నాయ్

అన్నవరానికి పవన్ కల్యాణ్..

వారాహి యాత్రకు సర్వం సిద్ధం



2

## సీమ ప్రజలను సీఎం మోసం చేశారు

వైసీపీ పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్టయినా పూర్తి చేసిందా?

రాయలసీమకు ఒక్క పరిశ్రమనైనా తీసుకువచ్చారా?

బద్వేల్ సభలో లోకేశ్ సంచలన వ్యాఖ్యలు



బద్వేల్, జూన్ 12 (మనం న్యూస్) : రాయలసీమ ప్రజలను సీఎం జగన్ మోసం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు బద్వేల్లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. అధికార ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్టయినా పూర్తి చేసిందా? రాయలసీమకు ఒక్క పరిశ్రమనైనా తీసుకువచ్చారా? తెదేపా ..మిగతా 2లో



## మోగిన బడిగంటలు

ముగిసిన వేసవి సెలవులు

తెరుచుకున్న స్కూళ్లు

2



## మాకు అవసరం లేదు

ఏపీలో బీజేపీ.. టీజేపీగా మారిపోయింది

పొత్తులపై మంత్రి గుడివాడ అమర్నాథ్ హాట్ కామెంట్స్

విశాఖపట్నం, జూన్ 12 (మనం న్యూస్) : పొత్తుల అంశంపై ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హాట్ కామెంట్స్ చేశారు. మాకు పొత్తు అవసరం లేదని ఆయన తేల్చి చెప్పారు. అంతేకాదు, వైసీపీకి.. దేశంలో ఏ పార్టీతోనూ పొత్తు లేదన్నారు. వైసీపీకి ఎవరి సహకారం అక్కర్లేదని, ఏ పార్టీతోనూ పొత్తులు పెట్టుకోవాల్సిన అవసరమూ లేదని అన్నారు. పార్టీలన్నీ కలిసి పోటీ చేయాలని మంత్రి గుడివాడ సూచించారు. తిరుపతిలో అమిత్ షాపై రాళ్లు వేసిన వారే, ఇప్పుడు పువ్వులు వేస్తున్నారని మంత్రి అన్నారు. ఏపీలో ఒక్క ఎమ్మెల్యే స్థానం గెలవని వారే, రాబోయే ఎన్నికల్లో 20 లోక్ సభ స్థానాలు కావాలంటున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ మాకు ఎంత గౌరవం ఇస్తుందో, మేము కూడా అంతే గౌరవిస్తాం అన్నారు మంత్రి గుడివాడ అమర్నాథ్. రాష్ట్రంలో ఉన్న పథకాలన్నీ కేంద్ర నిధులతోనే ఇస్తున్నట్టుగా బీజేపీ ప్రచారం చేయడం సమంజసం ..మిగతా 2లో

## ప్రతి ఒక్కరికి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

జగనన్న విద్యా కానుక విద్యార్థులకు తదితరులకు వరం


మా చిన్నతనంలో కొత్త బట్టలు షూ లేకపోవడం లోటుగా అనిపించేది

విద్యార్థులకు చిరుతనంలో సూక్ష్మమైన విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి

ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



ఆదోని, జూన్ 12, మనం న్యూస్ : ప్రతి పేదవారికి మెరుగైన విద్య అందించి వారి భవిష్యత్తు బంగారబాటన నడిపించడమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని సోమవారం మండల పరిధిలోనే విరుపాపురం పంచాయతీ పరిధిలో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించిన డిప్లమా కళాశాల నూతన భవనాన్ని బుగ్గల రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ 2009లో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పాలిటెక్నిక్ కాలేజీ మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆయన తనయుడు వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పూర్తవడం, నేడు ప్రారంభించుకోవడం గొప్ప విషయం అన్నారు. రూ. కోట్లాది రూపాయాలతో ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలలు, ప్రభుత్వ భవనాల నిర్మించడం, వసతులు మెరుగుపరచడం వంటివి అభివద్ధిలో భాగమన్నారు. మరుగుదొడ్లు, మంచినీళ్లు లేని పాఠశాలలు సహా మొత్తం 40 వేల స్కూళ్లు కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆదోనికి మెడికల్ కాలేజీ రావడం ..మిగతా 2లో



## 'చల్లని' కబురు..

రాయలసీమను తాకిన రుతుపవనాలు..

ఒక్కసారిగా క్షీణించిన ఉష్ణోగ్రతలు

అమరావతి, జూన్ 12 (మనం న్యూస్) : నైరుతి రుతు పవనాలు రాయలసీమలోని ప్రవేశించాయి. ఆదివారం రాయలసీమలోని పలు ప్రాంతాలను రుతుపవనాలు తాకిటన్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరో 48 గంటల్లో రాయలసీమ అంతటా వ్యాపించే అవకాశం ఉంది. మే 8వ తేదీన రుతు పవనాలు కేరళను తాకిన సంగతి తెలిసిందే. సాధారణంగా కేరళలోకి ప్రవేశించని తర్వాత ఏపీని తాకడానికి నాలుగు రోజుల సమయం ..మిగతా 2లో

### మంచిమాట

మనం జరిగిపోయిన దాన్ని వెనక్కి వెళ్లి మార్చలేకపోవొచ్చు కానీ జరగబోయేదాన్ని కచ్చితంగా మార్చవచ్చు.

శుభోదయం

# ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

న్యూఢిల్లీ, జూన్ 12 : తూర్పు మధ్య అరేబియా సముద్రంలో బిపర్జోయ్ తుఫాను తీవ్ర తుపానుగా మారింది. గంటకు ఐదు కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతున్న ఈ తుఫాను గుజరాత్‌లోని పోర్ బందర్‌కు నైరుతి దిశగా 340 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. జూన్ 15న కచ్ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. ఈ క్రమంలో తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రభుత్వ సన్నద్ధతను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తుఫాను పరిస్థితి, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రధానికి వివరించారు. ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం సురక్షితంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ప్రధాని ఆదేశించారు. విద్యుత్, టెలికమ్యూనికేషన్స్, ఆరోగ్యం, తాగునీరు వంటి అన్ని అత్యవసర సేవల నిర్వహణ ఉండేలా చూడాలని కోరారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రధాన మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా, కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబా, ఎర్త్ సైన్సెస్ సెక్రటరీ ఎం రవిచంద్రన్, నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సభ్య కార్యదర్శి కమల్ కిషోర్, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) డైరెక్టర్ జనరల్ హాజరయ్యారు. తుఫాను తీవ్రత పెరిగితే ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజా భద్రతకు భరోసా కల్పించాలని ప్రధాని మోడీ ఆదేశించారు. తుఫాను దృష్ట్యా అధికారులు సముద్ర తీరాల జిల్లాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అంతేకాకుండా గుజరాత్ దక్షిణ, ఉత్తర తీరాల్లో చేపల వేట కార్యకలాపాలను నిలిపివేశారు.

ఇప్పటివరకు 1,300 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తీరప్రాంత ద్వారకా అధికారులు తెలిపారు. సౌరాష్ట్ర-కచ్ ప్రాంతాల్లో సముద్రానికి దగ్గరగా ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించేందుకు స్థానిక యంత్రాంగం కృషి చేస్తుండటంతో కచ్ జిల్లాలోని తీర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. మత్స్యకారులు ఈ నెల 15 వరకు సముద్రంలో వేటకు వెళ్లొద్దని తీరప్రాంతాల్లో హెచ్చరికలు పంపారు. మరోవైపు సముద్రంలో ఉన్న మత్స్యకారులు తీరానికి తిరిగి రావాలని సూచించారు. ఆన్షోర్, ఆఫ్షోర్ కార్యకలాపాలను క్రమబద్ధీకరించాలనీ, కచ్, దేవభూమి ద్వారకా, పోరుబందరు, జామ్ నగర్, రాజ్ కోట్, జునాగఢ్, మోర్బి జిల్లాలతో సహా సౌరాష్ట్ర, కచ్ తీర ప్రాంతాల నుండి తరలింపును సమీకరించాలని కేంద్రం గుజరాత్ ప్రభుత్వాన్ని కోరింది.

## చైనా ఇది తగునా..

బీజింగ్: డ్రాగన్ దేశం చైనా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. చైనాలో ఉన్న ఏకైక భారతీయ జర్నలిస్టు తమ దేశం నుంచి వెళ్లిపోవాలని తాజాగా చైనా ఆదేశాలు జారీ చేసింది. దీని కోసం ఈ నెల చివరి వరకు గడువు ఇచ్చినట్లు సమాచారం. దీంతో చైనాలో ఇప్పటివరకు ఉన్న ఒకే ఒక్క భారత మీడియా ప్రతినిధి కూడా అక్కడ నుంచి రావాల్సి ఉంటుంది. వివరాల ప్రకారం.. ప్రస్తుతం పీటీఐ రిపోర్టర్ ఒకరు చైనాలో ఉన్నారు. అయితే, భారత జర్నలిస్టుల వీసా రెన్యూవల్ చేసేందుకు చైనా ప్రభుత్వం నిరాకరించింది. చైనాలో ఈ ఏడాది మొదటివరకు పలు భారత మీడియా సంస్థల నుంచి నలుగురు జర్నలిస్టులు విధులు నిర్వహించారు. హిందుస్థాన్ టైమ్స్కు చెందిన ఓ రిపోర్టర్ గత ఆదివారమే చైనా వదిలి వచ్చేశారు. దూరదర్శన్, ద హిందూకు చెందిన రిపోర్టర్లను ఏప్రిల్లోనే పంపించేశారు. ఇక, మిగిలిన పీటీఐ రిపోర్టర్ను కూడా చైనా ఇంటికి పంపించనుంది. కాగా, దీనిపై ఇరుదేశాల విదేశాంగ శాఖల నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు. మరోవైపు.. విదేశీ మీడియా ప్రతినిధులకు సంబంధించి చైనా కండిషన్స్ పెడుతోంది. అయితే, జర్నలిస్టుల వీసాకు సంబంధించి భారత ప్రభుత్వం గత నెలలో ఓ ప్రకటన చేసింది. భారత్లో పనిచేసే చైనా జర్నలిస్టులకు ఎటువంటి ఆటంకాలు లేనప్పటికీ.. చైనాలో భారత జర్నలిస్టులకు మాత్రం ఇలాంటి వెసులుబాటు లేదని పేర్కొంది. ఇక, లడాఖ్, సిక్కిం వద్ద జరిగిన ఘర్షణలతో రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. సరిహద్దు విషయంలో కొంతకాలంగా ప్రతిష్టంభన కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జర్నలిస్టులకు వీసా రెన్యువల్ చేయలేదని వాదనలు వినిపిస్తున్నాయి.

## బైక్‌టాక్సీ సంస్థలకు సుప్రీం షాక్

న్యూఢిల్లీ, జూన్ 12 (మనం న్యూస్): బైక్‌టాక్సీ సంస్థలకు సుప్రీంకోర్టు సోమవారం భారీ షాక్ ఇచ్చింది. ఢిల్లీలో బైక్ టాక్సీ సర్వీసులను అనుమతిస్తూ హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఆదేశాలను అత్యున్నత న్యాయస్థానం రద్దు చేసింది. ఢిల్లీ ప్రభుత్వం కొత్త పాలసీని రూపొందించేంత వరకూ ఢిల్లీలో టూవీలర్ నాన్ ట్రాన్స్‌పోర్ట్ టాక్సీలను నడపరాదంటూ ఆదేశాలు జారీ చేసింది. జూన్ 30వ తేదీ నాటికి బైక్‌టాక్సీల అనుమతిపై నూతన విధానాన్ని తీసుకువస్తామని ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విన్నవించింది. దీంతో అప్పటి వరకూ ఢిల్లీలో టాక్సీ సేవలకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్టయింది. ఢిల్లీ ప్రభుత్వం గత ఫిబ్రవరిలో రైడ్ షేరింగ్ సంస్థల బైక్ టాక్సీ సర్వీసులపై నిషేధం విధించింది. వాణిజ్య అవసరాల కోసం ద్విచక్ర వాహనాలను ఉపయోగించడం మోటారు వాహనాల చట్టం1988ని ఉల్లంఘించడమేనంటూ నోటీసులు ఇచ్చింది. దీనిపై రాపిడో, ఉబర్ ఇండియా సిస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టును ఆశ్రయించాయి. ఢిల్లీ ప్రభుత్వ ఇచ్చిన షోకాజ్ నోటీసును రాపిడో సవాలు చేస్తూ, ఇది ప్రాథమిక, రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని పేర్కొంది. దీనిపై హైకోర్టు మే 16న ఆదేశాలు జారీ చేసింది. బైక్‌టాక్సీల అనుమతిపై ఫైనల్ పాలసీని నోటిఫై చేసేంత వరకూ ఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకోరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాన్ని ఆప్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై జస్టిస్ అనురుద్ధ బోస్, జస్టిస్ రాజేష్ బిందాల్‌తో కూడిన సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ సోమవారం విచారణ జరిపి, ఢిల్లీ ప్రభుత్వం కొత్త పాలసీని రూపొందించేంత వరకూ ఢిల్లీలో బైక్ టాక్సీలను నడపకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది.



# పేదింటి పిల్లలు ప్రపంచాన్ని ఏలాలి

పల్నాడు, జూన్ 12 (మనం న్యూస్): జగనన్న విద్యాకానుకను సిఎం జగన్ లాంఛనంగా పల్నాడు క్రోసూరు స్కూల్‌లో ప్రారంభించారు. పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో బడులు తెరిచిన తొలిరోజే జగనన్న విద్యాకానుక ఇచ్చారు. నాలుగో విడత 'జగనన్న విద్యాకానుక' కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లా క్రోసూరులో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలతో పాటు వారి బెంచ్‌పైనే కూర్చొని కాసేపు సరదాగా సంభాషించారు. పిల్లలందరికీ విద్యాకానుక కిట్లు అందజేశారు. పిల్లలతో సెల్ఫీలు దిగి వారిని ఆనందంలో ముంచెత్తారు. ఇక వెళ్తూ వెళ్తూ.. బోర్డుపై 'ఆల్ ది బెస్ట్ స్టూడెంట్స్' అని రాశారు. ఆ తర్వాత పెదకూరపాడు నియోజకవర్గంలో రూ. 217కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన చేశారు. తొలుత విద్యార్థులతోపాటు తరగతి గదిలో కూర్చొన్న జగన్.. కాసేపు వారితో ముచ్చటించారు. ఎపిలోని పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఈ కార్యక్రమం చేపట్టారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు ఈ నాలుగేళ్లలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే రోజునే విద్యాకానుక అందిస్తున్నామని తెలిపారు. బిజెపి తనకు అండగా ఉండకపోవచ్చని.. తాను వాళ్లని నమ్ముకోలేదని సిఎం స్పష్టం చేశారు. ఈ కురుక్షేత్ర సంగ్రామంలో ప్రజలే తన సైన్యమని అన్నారు. మీ ఇంట్లో మంచి జరిగిందా ? లేదా ? అనేదే కొలమానంగా తీసుకోవాలని కోరారు. మంచి జరిగితే అండగా నిలవాలని జగన్ విజ్ఞప్తి చేశారు. పేదపిల్లల చేతుల్లో ట్యాబులు కనిపిస్తే ఓర్వలేని బుద్ధి చంద్రబాబుదన్నారు. అన్నింట్లోనూ.. పేదల పట్ల వ్యతిరేకత బుద్ధి ప్రదర్శించారనీ, అందుకు కారణం ఆయనలోని పెత్తందారీ మనస్తత్వమని చెప్పారు. చంద్రబాబు గత ఎన్నికలకు ముందు ఎన్నికల తరువాత మోసం చేశారని జగన్ విమర్శించారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా గుర్తించాలని కోరారు. అవినీతి, వివక్షకు తావులేకుండా నేరుగా లబ్దిదారులకు సంక్షేమం అందించిన ప్రభుత్వం వైసిపి అని స్పష్టం చేశారు. అక్కచెలలెమ్మల దగ్గరి నుంచి అన్ని వర్గాలకూ లబ్ది చేకూరుస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని హామీలను అమలు చేస్తున్నామన్నారు. కానీ... చంద్రబాబు బతుకే మోసం, అబద్ధం, కుట్ర, వాగ్దానాలు, వెన్నుపోటులు అన్నారు. ఈ గజదొంగల ముఠా ఆయనకు అండగా వస్తోంది. మూసేయడానికి సిద్ధంగా ఉన్న టిడిపి దుకాణంలో పక్కరాష్ట్రం నుంచి మేనిఫెస్టో తీసుకొచ్చి.. బిసిబిల్లాబాత్‌గా వండుతున్నారు. మనం చేసిన మంచిని, అందిస్తున్న సంక్షేమ పథకాలను కిచిడీ, పులిహోరగా వండే ప్రయత్నం చేస్తున్నారు. సిఎం అయిన 28 సంవత్సరాల తర్వాత.. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసిన తర్వాత రాయలసీమ, బీసీ, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లు అంటూ ఇవాళ మొదలుపెట్టారు. ఆ 14 సంవత్సరాలు ఏం గాడిదలు కాసావా చంద్రబాబు ? సిఎం అన్నారు. కేవలం ఎన్నికలప్పుడే వాగ్దానాలు.. వెన్నుపోట్లతో చంద్రబాబు చట్రం నడుస్తోందని సిఎం జగన్ ఎద్దేవా చేశారు. చంద్రబాబుది పెద్దందారీ మనస్తత్వం, వారిది పేదల వ్యతిరేక ఆలోచనలు ఉంటాయన్నారు. పేద పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు కనిపిస్తే చూడలేని వ్యక్తి చంద్రబాబు అన్నారు. వారికి ఇంగ్లీష్ మీడియం చదువులు లభించకూడదని చూసే వ్యక్తి చంద్రబాబు అని ఆరోపించారు. నాలుగేళ్లలో తమ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు చంద్రబాబు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా మహిళలకు తోడుగా నిలబడ్డామన్నారు. మరి గతంలో చంద్రబాబు మహిళలకు ఏం చేశారని ప్రశ్నించారు.

చంద్రబాబు ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం తర్వాత మోసం చేశారన్నారు. రైతులకు, యువతకు, ఎస్సీ, ఎస్టీలకు, బీసీలకు, మైనార్టీలకు, ఓసీల్లోని నిరుపేదలను అందర్నీ మోసం చేశారన్నారు. చంద్రబాబు బతుకే మోసం అన్నారు. చంద్రబాబు బతుకే పెద్ద అబద్ధమన్నారు జగన్. చంద్రబాబుది పెద్దందారి మనస్తత్వం, ఈ బాబు పేదలకు వ్యతిరేకం అని మర్చిపోవద్దన్నారు. పద్నాలుగు ఏళ్ల సీఎం పోస్టులో ఉండి కూడా చంద్రబాబు పేరు చెబితే ఓ ఒక్క సంక్షేమ పథకం, మంచి గుర్తుకురాదన్నారు. వెన్నుపోట్లు, మోసం, కుట్ర, దగా మాత్రమే గుర్తుకు వస్తాయన్నారు. ఇన్ని విషయాల్లో ఇంత దారుణంగా ప్రజలను మోసం చేస్తున్నా.. అన్ని విషయాల్లో బాబును వెనుకేసుకు రావడానికి ఓ వర్గం మీడియా, దత్తపుత్రుడు మాత్రమే తోడుగా ఉన్నారు. బాబు పాలన వల్ల తమకు మేలు జరిగిందని... ఓ ప్రాంతంగానీ, సామాజిక వర్గం కానీ, పేదలు కానీ ఆయనకు తోడుగా లేరని అన్నారు. ప్రజలను మోసం చేస్తూ మరోసారి అధికారం ఇస్తే మయసభను నిర్మిస్తామంటున్నారు. ఇంటింటికీ కేజీ బంగారం ఇస్తామంటున్నారు. ఇంటింటికీ బెంజి కారు కూడా ఇస్తామన్నారు. ఈ కొత్త డ్రామాలు నమ్మొచ్చా అని అడుగుతున్నాను అన్నారు. కనీసం ఇప్పటికైనా చంద్రబాబు మరోసారి మోసానికి తెరతీయడం ఆపేస్తారని ఆశిద్దామన్నారు. వాగ్దనాలు, మోసం చేయడమే చంద్రబాబు సైకిల్ చక్రమన్నారు. పేదల ప్రభుత్వానికి బాబు పెద్దందారీ మనస్తత్వానికి మధ్య యుద్ధం అన్నారు. చంద్రబాబును టార్గెట్ చేసుకున్న జగన్... బీజేపీపై ఒకే మాట మాట్లాడారు. చంద్రబాబుకు మాదిరిగా బీజేపీ తనకు అండగా ఉండకపోవచ్చు అన్నారు.

## పవన్ మళ్లీ ప్రజల్లోకి..



గుంటూరు, జూన్ 12 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రేయస్సు కోరుతూ... జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలోని విశాల ప్రాంగణంలో హోమం నిర్వహించారు. ఇదే సమయంలో.. కార్యాలయ ప్రాంగణంలో భవన నిర్మాణం కోసం పవన్ భూమి పూజ నిర్వహించారు. సోమవారం ఉదయం 6:55 గంటలకు సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాల ధారణలో పవన్ యాగశాలకు వచ్చి దీక్ష చేపట్టారు. ఇందుకు సంబంధించి.. జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. విగ్రహం.. యంత్రం.. హోమం ఆలంబనగా ఈరోజు ఉదయం ప్రారంభమైన ఈ యాగం నేడు కూడా కొనసాగుతుంది. ఈ యాగానికి గణపతి పూజతో స్వయంగా అంకురార్పణ చేసి దేవతామూర్తులకు ప్రణతులు అర్పించారు. యాగశాలలో ఐదుగురు దేవతామూర్తులను ప్రతిష్టాపించారు. ఈ యాగపీఠంపై పరివేష్టితులై ఉన్నారు. ఈ ఐదు దేవతా మూర్తులకు అభిముఖంగా యంత్రస్థాపన చేపట్టారు. యాగ సాంప్రదాయ మేళవింపులో భాగంగా.. మామిడి తోరణాలు, పూలహారాలు, అరటిచెట్లు, రంగవల్లుల అలంకరణతో యాగశాలను అలంకరించారు. కేవలం రుత్వికులు మాత్రమే సాంప్రదాయబద్ధంగా ఈ యాగాన్ని నిర్వర్తిస్తున్నారు. ఇప్పటివరకూ ఒక లెక్కఇప్పట్నుంచి మరో లెక్క అన్నట్టుగా ఇకపై మంగళగిరిలోనే ఉండబోతున్నారు. పవన్ ఒక్కరే కాదు, జనసేన ఆపరేషన్స్ అన్నీ మంగళగిరి నుంచే జరగనున్నాయ్. ఇప్పటివరకు హైదరాబాద్ నుంచి జరుగుతోన్న కార్యకలాపాలను కూడా మంగళగిరి నుంచే నిర్వహించాలని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఇకపై జనసేన విభాగాలన్నీ మంగళగిరి పార్టీ ఆఫీస్ నుంచే పనిచేయను న్నాయి. 12వందల గజాల స్థలంలో జీప్లస్ 5 భవనం కోసం భూమిపూజ చేశారు. ఎన్నికల్లోపే ఈ భవన నిర్మాణం పూర్తిచేసి ఇక్కడ్నుంచే అన్ని విభాగాలు పనిచేసేలా ప్లాన్ చేశారు. ఈ క్రమంలోనే మంగళగిరి జనసేన ఆఫీస్‌లో ప్రస్తుతం ప్రత్యేక యాగం చేపట్టారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు రెడీ అయ్యారు. వారాహి యాత్రకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా నేడు సాయంత్రానికి అన్నవరం చేరుకోనున్నారు జనసేనాని పవన్ కల్యాణ్. కాగా, రత్నగిరి కొండపై భక్తుల రద్దీ ఉంది. దీంతో సత్యగిరి కొండపై పల్లవి గెస్ట్ హౌస్‌లో రాత్రికి పవన్ బస చేయనున్నారు.

## ప్రతి ఒక్కరికి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధికి నవశకం అన్నారు. జీఐఎస్ సమ్మిట్ సాక్షిగా ఎంతో మంది పారిశ్రామికవేత్తలు రూ.లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీలో పెట్టడానికి వచ్చామని ప్రకటించడం ప్రతిపక్షం చూడకపోయినా ప్రజలు గమనిస్తున్నారనీ తెలియజేశారు. ఏ రంగంలోనైనా ఎదిగేందుకు ముఖ్యంగా మహిళలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మనది మాత్రమేనన్నారు. రైతులు, విద్యార్థులు, యువతకు సహా అందరినీ దష్టిలో ఉంచుకునే జనం మెచ్చే పరిపాలన సాగుతుందన్నారు. పరిశ్రమలకు కావలసిన నైపుణ్యంతో యువత సన్నద్ధం కావడానికి ..డిజైన్ చేయడానికి ఇంజినీరింగ్, తయారీ రంగంలో పాలిటెక్నిక్, మానవవనరులు ప్రధానంగా ఐటీఐలను ఆధునీకరిస్తున్నా విషయాన్ని తెలియజేశారు. ఎప్పటికప్పుడు భవిష్యత్‌లో పోటీపడే విధంగా కరికులమ్‌ని సిద్ధం చేస్తున్నామన్నరు. పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ అనంతరం వెంటనే ఉపాధి అవకాశాలు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలన్నారు. ఆదోని నియోజకవర్గ అభివద్ధికోసం ఆ నియోజకవర్గంలోని డీఎంఎఫ్ నిధులు ఉపయోగించుకునే వీలు కల్పిస్తామన్నరు. మునిసిపల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జగనన్న కిట్లను పంపిణీ చేషారు. మాకు లేదనే బాధ లేకుండా విద్యార్థులందరికీ సమానంగా అన్నీ ఉండాలనే 'జగనన్న విద్యాకానుక తీసుకురావడం జరిగిందన్నారు. గత నాలుగేళ్ల క్రితం వరకూ టాయిలెట్ల వసతి సహా మౌలిక సదుపాయాలు ఉండేవి కాదన్నారు. నాడు - నేడు' ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత జగన్ కే దక్కింది అన్నారు. వాగులు, వంకలు దాటి, రోడ్లు, లైట్లు, రవాణా సౌకర్యాలు సహా ఏ వసతిలేని కాలంలోనే ఎంతో మంది సమజాన్ని మరింత ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. అన్ని వసతులు సమకూరుతున్న నేపథ్యంలో ఇక సమాజాన్ని మార్చేలా, మీ కుటుంబాన్ని నిలబెట్టేలా విద్యనభ్యసించండనీ సూచించారు. సదుపాయాల కల్పన బాధ్యతంతా ప్రభుత్వానిది, కష్టపడి చదివి ఎదిగే పని మాత్రమే విద్యార్థులు తీసుకోవాలన్నారు. మొట్టమొదట బల్బ్ కనిపెట్టి ప్రపంచానికే వెలుగు పంచిన సైంటిస్ట్ థామస్ అల్వా ఎడిసన్ చిన్నతనం నాటి కథను చెప్పి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన బుగ్గన రాజేంద్రనాథ్ 60 ఏళ్ల వయసులో టెలిగ్రాఫ్ కనిపెట్టే సమయంలో అగ్ని ప్రమాదం జరిగినా మళ్లీ పట్టుదలతో టెలిగ్రాఫ్ ని కనిపెట్టారు..పట్టుదలను వీడవద్దని హితవు పలికారు. హాజరైన ఎంపీ సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్,శాసన మండలి సభ్యులు మధుసూదన్, కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సజన, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీమ ప్రజలను సీఎం మోసం చేశారు

(మొదటిపేజీ తరువాయి)

చేసిన పనుల్లో 10శాతమైనా వైకాపా ప్రభుత్వం చేసిందా? అంటూ ప్రశ్నలు సంధించారు. మిషన్ రాయలసీమలో ఇచ్చిన హామీలకు తాము కట్టుబడి ఉన్నామని.. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని నెరవేరుస్తామని చెప్పారు. యువగళం పాదయాత్ర బద్వేల్లోకి ప్రవేశించగానే లోకేశ్కు అక్కడి ప్రజలు, పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. లోకేశ్ని చూసేందుకు, వారి సమస్యలు విన్నవించేందుకు మహిళలు, వృద్ధులు, యువత భారీగా రోడ్లపైకి వచ్చారు. అందరిని పలకరిస్తూ.. వారి సమస్యలు వింటూ.. తన పాదయాత్ర కొనసాగిస్తున్నారు లోకేశ్. అలాగే కరెంట్ బిల్లులు విపరీతంగా పెంచేశారని.. మే నెల బిల్లులు చూసి షాకయ్యామని పలువురు మహిళలు లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. సైకిల్ పాలన తెచ్చుకుంటే ప్రజలపై వేసిన భారం తగ్గిస్తామని లోకేశ్ ప్రజలకు తెలిపారు.

## టీడీపీ ట్రాప్‌లో బీజేపీ..

- అమిత్‌షా వ్యాఖ్యలపై వైవీ సుబ్బారెడ్డి స్పందన

విశాఖపట్నం, జూన్ 12 (మనం న్యూస్) : బీజేపీ.. టీడీపీ ట్రాప్లో పడిందని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఆయన విశాఖపట్నంలో మీడియాలో మాట్లాడుతూ, 'టీడీపీ నేతల మాటలనే అమిత్షా చెప్పారు. అమిత్షా సభా వేదికపై ఉన్నవారంతా టీడీపీ నేతలే. వారంతా పసుపు కండువా తీసి కాషాయ కండువా వేసుకున్న నేతలే'' అని సుబ్బారెడ్డి మండిపడ్డారు. ''2014-19 వరకు టీడీపీతో కలిసున్న బీజేపీ అప్పుడు ఏం చేసింది?. టీడీపీ అవినీతిలో బీజేపీ భాగస్వామ్యం లేదా?. విశాఖ స్టీల్ప్లాంట్ప అమిత్షా ఎందుకు మాట్లాడలేదు?'' అంటూ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు.

## మోగిన బడిగంటలు

- జూన్ 17 వరకూ ఒంటిపూట బడులు..
- వచ్చే సోమవారం నుంచి అకడమిక్ క్యాలెండర్ యథాతథం

అమరావతి, జూన్ 12 (మనం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు సోమవారం నుంచి పునఃప్రారంభమయ్యాయి. పిల్లలందరూ బడిబాటపట్టారు. వేసవి సెలవులు ముగిసినా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో జూన్ 17వ తేదీ వరకూ ఒంటిపూట బడులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో జూన్ 17 వరకు ప్రతి రోజూ ఉదయం 7:30 గంటలకే బడి గంట మోగుతోంది. ఇక తరగతులు 11:30 గంటల వరకే నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్కుమార్ అన్ని పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేశారు. ఉదయం 8:30 నుంచి 9 గంటల మధ్య రాగి జావ, ఆ తర్వాత11.30 నుంచి 12 గంటల మధ్య మధ్యాహ్న భోజనం పంపిణీ చేయాలని ఆ ఉత్తర్వుల్లో వివరించారు. దీంతో నేటి మొదలు వచ్చే శనివారం వరకు ఇదే రీతిలో ఒంటిపూట బడులు జరుగుతాయి. మరోవైపు వచ్చే నాలుగైదు రోజుల్లో 40 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సైతం హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అన్ని బోర్డుల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు ఆ ఆదేశాలు తప్పక పాటించాలని సూచించారు. వచ్చే సోమవారం నుంచి అంటే జూన్ 19వ తేదీ నుంచి 2023-24 విద్యా ప్రణాళికలోని షెడ్యూల్ ప్రకారం పాఠశాలలు యథాతథంగా పనిచేస్తాయని ఆయన తెలిపారు.

## బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదు

భోపాల్, జూన్ 12 (మనం న్యూస్): కర్ణాటక ఎన్నికల్లో సాధించిన విజయంతో ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సోమవారంనాడు మధ్యప్రదేశ్‌లో పర్యటించి గ్వారీఘాట్ వద్ద నర్మదా పూజలో పాల్గొన్నారు. ప్రియాంక వెంట కాంగ్రెస్ నేత, మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్, పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి జేపీ అగర్వాల్, రాజ్యసభ ఎంపీ వివేక్ తన్ఖా ఉన్నారు. మధ్యప్రదేశ్ జీవనాడిగా భావించే నర్మదా నదికి పూజలు చేసిన అనంతరం జబల్‌పూర్ నుంచి పార్టీ ప్రచారాన్ని ప్రియాంక ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు రూ.1,500 నెలవారీ సాయం అందిస్తామని, గ్యాస్ సిలెండర్ ధరను రూ.1000 నుంచి రూ.500కు తగ్గిస్తామని, రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల బకాయిలను రద్దు చేస్తామని, 1000 యూనిట్ల వరకూ విద్యుత్‌ను ఉచితంగా అందిస్తామని, 200 యూనిట్ల లోపు వినియోగిస్తే సగానికి ఛార్జీలు తగ్గిస్తామని ప్రియాంక హామీ ఇచ్చారు. మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం గత మూడేళ్లలో కేవలం 21 ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, 18 ఏళ్లుగా బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదని, పెద్ద పెద్ద హామీలివ్వడం, వాటిని గాలికి వదిలేయడం పరిపాటైందని అన్నారు. డబుల్ ఇంజన్, ట్రిపుల్ ఇంజన్ ప్రభుత్వాలను తాను చాలా చూశానని, అలాంటి వారికి హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని ప్రియాంక అన్నారు. మహాకేళ్వర్ ఆలయంలో సప్తర్షుల విగ్రహాలు కుప్పకూలడంపై మాట్లాడుతూ, దేవుళ్లను కూడా బీజేపీ లూటీ చేయడం మానడం లేదన్నారు. బీజేపీ లూటీకి మహాకాళ్ కూడా మినహాయింపు కాదన్నారు.

## 'చల్లని' కబురు..

పడుతుంది. జూన్ 12 నాటికి రుతు పవనాలు ఏపీకి రావల్సి ఉంది. ఐతే ఈసారి ఒకరోజు ముందుగానే ఏపీలోకి ప్రవేశించాయి. బిపర్జోయ్ తుపాను కారణంగా అవి చురుగ్గా కదలడంవల్ల ముందుగానే రాష్ట్రాన్ని తాకాయి. రానున్న వారం రోజుల్లో మొత్తం రాష్ట్రమంతా విస్తరిస్తాయని వాతావరణ శాఖాధికారులు తెలిపారు. రుతుపవనాలు రాష్ట్రమంతా విస్తరించే వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు, వడగాల్పులు కొనసాగనున్నాయి. సోమవారం 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 184 మండలాల్లో వడగాల్పులు వీశాయి. మన్యం జిల్లా సాలూరులో అత్యధికంగా 44.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంగళవారం 43 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 266 మండలాల్లో వడగాల్పులు, బుధవారం 56 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 294 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మరోవైపు పలుచోట్ల వర్షాలు కూడా కురుస్తున్నాయి. ఇక తిరుమలలో ఆదివారం ఉదయం నుంచే ఆకాశమంతా మబ్బులతో నిండిపోయింది. తీవ్ర ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు కాస్త ఉపశమనం లభించినట్లైంది.


## మాకు అవసరం లేదు

(మొదటిపేజీ తరువాయి)

కాదన్నారాయన. రాష్ట్ర విభజన కారణంగా నేటికీ ఇబ్బంది పడుతున్నామని మంత్రి గుడివాడ వాపోయారు. రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్ట్, ప్రత్యేక హోదా అంశాలు గాలికి వదిలేశారని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. విభజన చట్టంలో ఉన్నవి ఇచ్చారు తప్ప, మిగిలినవి ఏం ఇచ్చారు? అని కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ని నిలదీశారు. గడిచిన నాలుగు సంవత్సరాల్లో ఏపీకి ఇసుక ద్వారా రూ.4వేల కోట్ల ఆదాయం వచ్చిందని మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. మరి.. 2014-2019 సంవత్సరాల్లో ఇసుక ద్వారా వచ్చిన ఆదాయం ఏమైందని ప్రశ్నించారు. సుజనాచౌదరి, సీఎం రమేశ్, పురందేశ్వరి బీజేపీ నాయకులా? అని మంత్రి అడిగారు. చంద్రబాబును కాపాడటానికి వీళ్ళంత టీ-బీజేపీ అని విమర్శించారు. తొమ్మిది సంవత్సరాల మోదీ పాలనను.. బీజేపీ కన్నా ఎక్కువగా టీడీపీ సంబరాలు చేసుకుంటోంది. అమిత్ షా, బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాము. స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని అమిత్ షా ప్రకటన చేస్తారని ఆశించాం. విశాఖ స్టీల్ ప్లాంట్ స్కామ్ చేసింది బీజేపీ. 32మంది ప్రాణ త్యాగంతో స్టీల్ ప్లాంట్ సాధించుకున్నాం. అమరావతి ఒక పెద్ద స్కామ్ అని బీజేపీ నేతలే చెప్పారు అని మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో బీజేపీ.. టీడీపీగా మారిపోయింది. రాళ్లు వేసిన అమిత్ షాపై ఇప్పుడు టీడీపీ నాయకులు పువ్వులు వేస్తున్నారు. కనీసం ఒక్క సీటు లేని బీజేపీ 20 సీట్లు ఎలా ఆశిస్తుంది. ఇప్పటి వరకు వైఎస్సార్సీపీ ఒంటరిగానే పోటీ చేసింది. ఇప్పుడు కూడా అలాగే చేస్తుంది. ఒంటరిగా పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పలేని పార్టీ నాయకులు ఇప్పుడు సంబరపడిపోతున్నారు. అందరూ ఏకమైనా ప్రజా బలం మాత్రం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైపే ఉందన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా 4వ విడత జగనన్న విద్యా కానుక పంపిణీ

- పల్నాడు జిల్లా నుండి లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి
- పేదలకు అందించే నిజమైన ఆస్తి విద్య అని భావిస్తున్న ముఖ్యమంత్రి
- జిల్లాకు చెందిన 1,67,154 మంది విద్యార్థులకు రూ.41.79 కోట్ల తో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ
- జెడ్ పి చైర్మన్ శ్రీనివాసులు
- విద్యార్థులు ప్రధానంగా విద్య పై దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్పేదలకు విద్యను అందిస్తే వారి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతుంది అనేది ముఖ్యమంత్రి ఆశయం
- చిత్తూరు ఎం ఎల్ ఏ శ్రీనివాసులు





చిత్తూరు, జూన్ 12, మనం న్యూస్: పేదలకు అందించే నిజమైన ఆస్తి విద్య అని ముఖ్యమంత్రి భావిస్తున్నారని జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 4వ విడత జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా క్రోసూరు నుండి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాకు సంబంధించి చిత్తూరు లోని గ్రీమ్స్ పేట నందు గల మున్సిపల్ హై స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జెడ్ పి చైర్మన్ తో పాటుజిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్,చిత్తూరు ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు చిత్తూరు మేయర్ అముద,తదితర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 4 వ విడత జగనన్న విద్యా కనుక కిట్లను పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాకు చెందిన 1,67,154 మంది విద్యార్థులకు రూ.41.79 కోట్ల ఖర్చుతో విద్యా కానుక కిట్లను పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. పేదలకు అందించే నిజమైన ఆస్తి విద్య అని ముఖ్యమంత్రి భావిస్తున్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ముఖ్యమంత్రి స్వయంగా ప్రత్యేక దృష్టి సారించి నాణ్యమైన వస్తువులను పిల్లలకు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఒక మేనమామగా ఎల్ కె జి నుండి పిజి వరకు ఉచితంగా చదివించడం జరుగుతుందని, విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాల ద్వారా చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలలకు, మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య భారం కాకూడదని అమ్మఒడి కార్యక్రమం ప్రారంభించారని, నాడు - నేడు ద్వారా ప్రభుత్వ స్కూల్ లకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. 8 వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్తో ట్యాబ్లను అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల విద్యార్థులకు 4వ విడత జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ కార్య క్రమాన్నిప్రారంభించారని తెలిపారు. ఒక్కొక్క కిట్ లో ఒక స్కూల్ బ్యాగ్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్స్లు, బెల్ట్, మూడు జతల యూనిఫారం క్లాత్ లు, డిక్షనరీలు, టెక్స్ట్ బుక్లు, వర్క్ బుక్లు ఉంటాయని అన్నారు. విద్యార్థులు ప్రధానంగా విద్యపై దృష్టి సారించి విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం బోధన ద్వారా బయట ప్రపంచంలో పోటీని తట్టుకుని నిలబడగలుగుతారని తెలిపారు. చిత్తూరు ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పలు సంస్కరణలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా జగనన్న విద్యా కానుక పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వరుసగా 4 విడతగా జగనన్న విద్యా కానుక పథకం లబ్ధిని అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పేద విద్యార్థులను ఉచితంగా చదివించే కార్యక్రమం చేపడుతున్నారని, విద్యార్థులు విద్యను అభ్యసించి మంచి స్థాయిలో ఉంటే వారి కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా మంచి స్థాయికి తీసుకురావచ్చన్నది ముఖ్యమంత్రి ఉద్దేశ్యం అన్నారు. ముఖ్యమంత్రి గా బాధ్యత తీసుకున్న అనంతరం అమ్మఒడి కార్యక్రమానికి మొట్టమొదటగా చిత్తూరు నుండే శ్రీకారం చుట్టారని తెలిపారు.

విద్యార్థులు తన చిన్నతనం నుండే కలెక్టర్లుగా, డాక్టర్లుగా, ఇంజినీర్లుగా, రాజకీయ వేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలలు కనాలని, ఆ కలల సాకారం కొరకు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు వైద్యం, సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సారించిందని తెలిపారు. చిత్తూరు నగర మేయర్ అముద మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక పథకాలు అమలు చేయడం జరుగుతున్నదనన్నారు. విద్యార్థులు బాగా చదువు కొని రాణించి, ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.డిఈఓ విజయేంద్ర రావ్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న విద్యా సంక్షేమ పథకాలతో బాగా రాణించాలని, ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. సమగ్రశిక్ష ఎపిసి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుకను విద్యార్థులు జాగ్రత్త గా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రీమ్స్ పేట పురపాలక ఉన్నత పాఠశాలలో 480 మంది విద్యార్థులకు రూ.12 లక్షల విలువ గల కిట్లను అతిధులు చేతుల మీదుగా అంద జేశారు. పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్ రెడ్డి, రాజేష్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రెడ్డి, ఎంఈఓ సెల్విరాజ్ 27వ వార్డు కౌన్సిలర్ ఇందు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నారి జన్మదిన వేడుకలు



కురబలకోట, జూన్ 12, మనం న్యూస్ : మదనపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తట్టి శారదమ్మ శ్రీనివాసులరెడ్డి మనవరాలు, తట్టి ప్రతాప్ రెడ్డి కుమార్తె తట్టి కనిష్క రెడ్డి జన్మదిన వేడుకలు మదనపల్లిలో ఘనంగా జరిగాయి. బంధుమిత్రుల మధ్య ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా చిన్నారికి పలువురు శుభాశీస్సులు అందజేశారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు, మదనపల్లి మున్సి పాలిటీ వైస్ చైర్మన్ జంగా చలపతి, పోరెడ్డి భాను ప్రకాష్, తట్టి హరికృష్ణ రెడ్డి, యువ నాయకుల శెట్టి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ న్యాయం చేయలేదని ఆర్డీవోకు ఫిర్యాదు



మదనపల్లి క్రైమ్, జూన్ 12, మనం న్యూస్ : బి కొత్తకోట ఎస్ఐ రామ్మోహన్ పై సోమవారం మదనపల్లి ఆర్డీవో మురళికి బాధిత రైతులు స్పందనలో ఫిర్యాదు చేశారు. బి కొత్తకోట మండలం, జరుపువారిపల్లెకు చెందిన దంపతులు సుధాకర్, అంజమ్మ భూమిలోనికి అదే ఊరికి చెందిన త్యాగరాజు, ఆదినారాయణ తదితరులు ఇటీవల దౌర్జన్యంగా ప్రవేశించి, డ్రిప్ పైపులు, టమాటా కట్టెలకు నిప్పుపెట్టి కాల్చేసారన్నారు. అడ్డుకోబోయిన భూ యజమాని సుధాకర్, అతని భార్య అంజమ్మపై భౌతిక దాడికి పాల్పడ్డారని తెలిపారు. జరిగిన ఘటనపై బీ కొత్తకోట ఎస్ఐ రామ్మోహన్ కు ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. వన్ సైడ్ మారి పోయి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.

## అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళాలు వితరణ

- మల్లికార్జున్ రెడ్డి (రిటైర్డ్ ఎంఈఓ)



చంద్రగిరి, జూన్ 12, మనం న్యూస్ : సత్య ప్రమాణాలకు కొలువైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ సమగ్రాభివృద్ధికి చంద్రగిరి మండల పరిధి లోని తొండవాడ పంచాయతీ చెందిన ఎల్ మల్లికార్జున్ రెడ్డి (రిటైర్డ్ ఎంఈఓ), శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ1,00,116/లు, ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి కి అందజేశారు. అనంతరం ఆయనకి అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు వేమారెడ్డి, కోలా మల్లికార్జున పాల్గొన్నారు.

## విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ



రామకుప్పం, జూన్ 12, మనం న్యూస్ : రామకుప్పం మండలం బంధార్లపల్లి జిల్లాపరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మండల వై. సి. పి అధ్యక్షుడు బాబూరెడ్డి ఎం. పి. పి సుబ్రహ్మణ్యం జడ్. పి. టి. సి నితిన్ కొకన్వీనర్ చంద్రారెడ్డి సర్పంచులు మురళి, రాజగోపాల్ చేతులు మీదగా జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి పేదవిద్యార్థి చదవాలన్న ఆశయంతో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక బ్యాగులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు ప్రతి విద్యార్థి జగనన్న ఆశయ సాధన కోసం విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు విద్యార్థులు విద్యా కానుక బ్యాగులను ప్రతి విద్యార్థికి అందించే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి చైర్మెన్ మనోహర్ అప్పి గోపి మురుగేష్ పాటశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పించిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలి





రేణిగుంట, జూన్ 12, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా గొప్ప అవకాశం కల్పించి విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తున్నదని సద్వియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. సోమవారం మద్యాహ్నం రేణిగుంట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాటశాలలో జగనన్న విద్యాకనుక పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా పల్నాడు జిల్లాలో గౌ. ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జగనన్న విద్యాకనుక పంపిణీ చేపట్టారని, నేటి నుండి ఈ నెల 19 వరకు జిల్లాలో జగనన్న విద్యా కనుక పంపిణీ చేపట్టడం జరుగుతుందని అన్నారు. పాటశాలల ప్రారంభం రోజునే విద్యాకనుక పంపిణీ చేయడానికి కారణం ఏ ఒక్క రోజు కూడా వృదా కాకుండా మొదటి రోజు నుండే చదువు పై దృష్టి పెట్టాలని అన్నారు. ఇంతటి సౌకర్యం ప్రవేటు బడుల్లో లేదని, ప్రభు త్వం అందిస్తున్న సహాకారం అందిపుచ్చుకుని బాగా చదివి తల్లిద oడ్రులకు, గ్రామానికి , రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు. సి.ఎం.గారి ఉద్దేశ్యం చదువు పై పెట్టే ప్రతి పైసా వృధా కాదని అయన ఆలోచనా విదానానికి తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి పౌరులుగా, విద్యా వేత్తలుగా ఎదిగేలా తీర్చి దిద్దాలని అన్నారు. ఇప్పుడు ఇస్తున్న పాట్య పుస్తకాలలో ఒక పేజి ఇంగ్లిష్ , మరోపేజి తెలుగు ఉండేలా మీరు అర్థం చేసుకునే విధంగా, రేపు ప్రప్రంచ స్థాయి పోటీల్లో ఇంగ్లిష్ రాలేదని అనుకోకుండా రూపొందించి ఇస్తున్నారని అన్నారు. ఈ నెల 15 న నియోజక వర్గ స్థాయిలో , 17న జిల్లా స్థాయిలో గత సంవత్సరం పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ, మూడవ నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు 937 మందికి అందించనున్నారని తెలిపారు. ఉపాద్యాయులు , విద్యాశాఖ అధికారులు మీకు అందించే విద్యాకనుక పై సెలవుల్లో కూడా పనిచేసి , బోర్డులు పెట్టి వస్తువుల నాణ్యత పరిశీలించుకునే విధంగా ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ఏర్పాటు చేసి ఏ లోపాలు వస్తువులనే అందిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం బై-జుస్ ట్యాబ్ లను 8 వతరగతి విద్యార్థులకు పంపిణీ చేసారని, ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేకునేలా బై జుస్ ట్యాబ్ లను వాడాలని , ఈ ఏడాది అందించనున్న ట్యాబ్ లలో 8,9,10 తరగతుల పాట్యాంసాలు కలిగి ఉంటాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన భాద్యత నెరవేర్చింది , పిల్లలు చదువుపై దృష్టి పెట్టి మంచి పేరు తేవాలి, తిరుమల వెంకటరమణ స్వామి పాదాల చెంత వున్నారు, స్వామీ ఆశ్వీరరాదం ఎల్లపుడు వుంటుంది , బాగా చాదవాలని మరొక్క సారి అన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యకానుక పంపిణీ చేపట్టారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగేశం, జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, ప్రధానోపాద్యయురాలు విష్ణువర్ధనం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయ డైరీ తెరిచే వరకు నా పోరాటం ఆగదు

- జిల్లా శాంతియు ఉద్యమ నేత ఈదల వెంకటాచలం నాయుడు




చిత్తూరు , జూన్ 12, మనం న్యూస్ : విజయ డైరీ తెరిచే వరకు నా పోరాటం ఆగదని జిల్లా రైతు సంఘం నాయకుడు ఈదెల వెంకటాచలం నాయుడు తెలిపారు. చిత్తూరు ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన సమావేశంలో సీఎం జగన్ చిత్తూరు లో మూతబడిన విజయ డైరీ, చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారం చేపట్టి నాలుగున్నర ఏళ్ళు పూర్తి అవుతున్న ఇంతవరకు ఇచ్చిన మాట నెరవేర్చలేదన్నారు. ఎన్టీఆర్ జలాశయ అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని, చిత్తూరు జిల్లా విడిపోయిన తర్వాత ఇలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. విజయ డైరీ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించేంత వరకు కాళ్లకు చెప్పులు వేయనని, చొక్కా తొడగనిని శపథం చేసినట్లు తెలిపారు. 32 సంవత్సరాలుగా ప్రజా పక్షాన నిలిచి రైతుల కోసం ప్రజల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. విజయ డైరీ చక్కర ఫ్యాక్టరీ తెరిపించాలని రైతు సంక్షేమ యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## దేవులపల్లి అమర్కు సాదర స్వాగతం



తిరుపతి, జూన్ 12, మనం న్యూస్: జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ వారు రెండు రోజుల జిల్లాలో పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న వీరికి సాదర స్వాగతం పలికిన జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య. అనంతరం వారు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

## రేపు 7వ మైలు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామివారి విగ్రహం వద్ద మహాశాంతి హోమం

తిరుమల,జూన్ 12, మనం న్యూస్: మానవాళి శ్రేయస్సు కోసం టీటీడీ జూన్ 14వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి ఘాట్ రోడ్ (డౌన్ ఘాట్)లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం సమీపం లోని 7వ మైలు వద్ద మహా శాంతి హోమం నిర్వహించనుంది. రెండు ఘాట్ రోడ్లలో ప్రమాదాలు జరగకుండా మరియు లోక శ్రేయస్సు కోసం టిటిడి ఈ విశిష్ట హోమం నిర్వహిస్తోంది.

# బాలకార్మిక వ్యవస్థ చట్టరీత్యా నేరం






తిరుపతిటౌన్, జూన్ 12, మనం న్యూస్: బాలలు చక్కగా ఆడుకుని చదువుకునే రోజుల్లో పనులకు వెళ్ళడం తప్పని, బాలకార్మిక వ్యవస్థ చట్టరీత్యా నేరం మని జిల్లా జాయింట్ కలెక్టర్ డి కె బాలాజీ అన్నారు. జూన్ మాసం 12 ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం స్థానిక ఎస్.వి.యు.క్యాంపస్ స్కూల్ నుండి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జె సి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని బాలలు చిన్న వయసులో కార్మికుల మారడం వల్ల మానసిక దృడత్వం లేకుండా , ఆరోగ్యం దెబ్బతిని, ఎదగలేక సమాజంలో తమవంతు భాగస్వామ్యం లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వం బాలకార్మిక వ్యవస్థ చట్టరీత్యా నేరం అందుకే ఈ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. బిజినెస్ షాప్ లు , హోటల్స్ , పరిశ్రమల వారు బాలలను పనుల్లో చేర్చుకోరాదని , ప్రభుత్వం చక్కటి విద్య, వసతి కల్పిస్తున్నదని సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి లేబర్ కమిషనర్ బాలు నాయక్, అసిస్టెంట్ కమిషనర్ లేబర్ కృష్ణా రెడ్డి , డి ఎస్ పి కాటమరాజు , ఐ సి డి ఎస్ అధికారులు , స్వచ్ఛంద సంస్థలు , కాంపస్ స్కూల్ విద్యార్థులు ఈ ర్యాలి లో పాల్గొన్నవారిలో వున్నారు.

# విఐపిలకు నిర్ధిష్ట సమయంలో దర్శనం

- స్థానిక భక్తులకు రాత్రి 7 గంటలనుంచి 9 వరకు అంతరాలయం దర్శనం
- శ్రీకాళహస్తీశ్వరాలయ దర్మకర్తల మండలి సమావేశంలో ఆమోదం



శ్రీకాళహస్తి, జూన్ 12, మనం న్యూస్ : శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధర్మకర్తల మండలి సమావేశంలో 48 అంశాలకు సంబంధించిన అజెండా పై చర్చించి ఆమోదించారు. మండలి సమావేశం అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే సలహాలు సూచనలతో ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణయాలు కు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సువర్ణముఖి నదిని పవిత్రంగా ఉంచడానికి పట్టణ పరిధిలో నది లోనీ మురుగునీరు పైప్ లైన్ ద్వారా తరలించే పథకానికి ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ప్రోటోకాల్ విఐపి లకు నిర్దిష్ట సమయంలో దర్శనం ఏర్పాటు చేసే అంశాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక భక్తులకు ప్రతిరోజు రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు అంతరాలయ దర్శనం కల్పిస్తున్నట్టు చెప్పారు. త్వరలో అమలులోకి తీసుకొస్తామని స్థానిక భక్తులకు శుభవార్త చెప్పారు.ఉదయం నుంచి సాయంత్రం 7 గంటల వరకు అంతరాలయ దర్శనానికి రూ.500 రూపాయలతో టికెట్ పెట్టనున్నట్లు వెల్లడించారు.ప్రధాన ఆలయంలో లీకేజీ నివారణకు సంబంధించి మూడు కోట్లతో లీకేజీ నివారణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని దాత సహకారంతో ఈ పనులు చేయనున్నట్లు తెలిపారు. కాశీ విశ్వనాథ స్వామి ఆలయ లీకేజీలు కూడా నివారించి ఆధునికరణ పనులు చేయనున్నట్లు తెలిపారు.రామసేతు వంతెన కొత్త బ్రిడ్జి మధ్య ఖాళీ స్థలంలో దక్షిణామూర్తి విగ్రహాన్ని ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తామని, ఏపీ సీడ్స్ సర్కిల్లో ధ్యానమూర్తి శివయ్య విగ్రహం ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక వాతావరణం పట్టణంలో కనిపించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఆదికాలంలో ఉన్న గురు దక్షిణామూర్తి బ్రహ్మోత్సవాల పునర్ధరణ చేయడంపై చర్చించినట్లు తెలిపారు.ఆలయంలో ఉద్యోగుల అంతర్గత బదిలీలు ధర్మకర్తల మండలి అనుమతితో మాత్రమే చేయాలని తీర్మానించారు. ఇష్టానుసారం అంతర్గత బదిలీలతో పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివరించారు. ప్రముఖుల ఆశీర్వాదం కు ఇకపై ప్రత్యేకంగా ఆశీర్వాద మండపం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారుగిరిప్రదక్షిణ మార్గంలో సోలార్ లైట్లు ఏర్పాటు, ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కు వెళ్లే భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పన,తదితర అంశాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. హరిత అభివృద్ధి పథకంలో ప్రస్తుతం పని చేస్తున్న వారి వయసు 50 ఏళ్ళు పైన పడటంతో వారు ప్రస్తుతం చేస్తున్న విధులుకే పరిమితం చేసి, మరో 25 మందిని హరిత అభివృద్ధి కోసం తీసుకోనున్నట్లు చెప్పారు. నిత్య అన్నదాన మండపం పైన మరో సెల్లార్ ఏర్పాటు చేసి ఒక విడుదల 1000 మందికి అన్నదానం చేసేలానిర్ణయం తీసుకున్నమన్నారు. విజ్ఞానగిరి వద్ద గణపతి మండపం నిర్మాణం విశాలంగా చేసి కళ్యాణోత్సవం తిలకించే విధంగా చేయనున్నట్లు తెలిపారు. స్థానిక కోనేరులో ఆహ్లాదకర వాతావరణం తీసుకురావడం పలు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

కార్ పార్కింగ్, సెల్ఫోన్ కౌంటర్స్ సిబ్బందికి యూనిఫామ్ పెడుతున్నట్లు తెలిపారు. అమ్మవారి నెప్పాల మండపం పునర్నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో ఆలయాన్ని అనుబంధ ఆలయాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామన్నారు. సమావేశంలో ఆలయ ఈవో సాగర్ బాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, సాధన మున్నా రాయల్,బుల్లెట్ జయశ్యామ్, కొండూరు సునీత, పసల సుమతి, రమాప్రభ, లక్ష్మి, మహీధర్ రెడ్డి, పెద్దిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, దాసరి జయమ్మ,ప్రత్యేక ఆహ్వానితులు జూలకంటి సుబ్బారావు, చింతామణి పాండు, పాల మంగళం నీలా, శ్రీదేవి, శోభ, మీనాక్షి. దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఏఈఓ, కృష్ణారెడ్డి, లోకేష్ రెడ్డి, ఈఈ నూకరత్నం, డిఈ శ్రీనివాసులు రెడ్డి సూపర్డెంట్ శ్రీహరి, విజయ సారథి,పారిశుధ్యం ఇంచార్జ్ రఘునాథ్ రెడ్డి, ఏఈలు రాజేశ్వరి, వేణుగోపాల్ రెడ్డి, శోభారాణి, ఎలక్ట్రికల్ ఏఈ మురళీధర్, వర్క్ ఇన్స్పెక్టర్, సూర్య ప్రసాద్, మరియు దేవస్థాన ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, మరియు దేవస్థాన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాలివీడు వాసి సురేష్ నాయక్‌కు డాక్టరేట్




గాలివీడు, జూన్ 12, మనం న్యూస్: మండలకేంద్రం గాలివీడు పట్టణంలోని రవీంద్రనగర్ కు చెందిన ఐ.సురేష్ నాయక్ డాక్టరేట్ పొందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఐ.శ్రీను నాయక్ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు),లక్ష్మీదేవి దంపతుల కుమారుడు సురేష్ నాయక్ సీడ్స్ అండ్ సైన్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచినందుకు డాక్టరేట్‌ను అందజేశారు. సోమవారం కర్ణాటక రాష్ట్రం ధార్వాడ్ నగరంలో జరిగిన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో గవర్నర్ తవర్ చాంద్ గెహ్లాట్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ప్రస్తుతం ఈయన మార్కాపురం ఎస్ ఎస్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.తమ కుమారుడు డాక్టరేట్ పట్టా అందుకోవడంపై తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.భవిష్యత్తులో మరిన్ని వున్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

ముద్దనూరు, జూన్ 12, మనం న్యూస్:ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంలో భాగంగా ముద్దనూరు ఇ.పి. యన్. ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీని ఐ సి డి ఎస్ సుపెరువైజర్ ముంతాజ్ బేగం సమక్షంలో సోమవారం నాలుగు రోడ్ల నుండి పాత బస్టాండ్ వరకు నిర్వహించి బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలక ప్రతి ఒక్కరి బాధ్యత అని బాల కార్మిక వ్యవస్థను అంతం చేయాలని పిలుపునిచ్చారు. బాలలందరిని పంపించి భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతామన్నారు. బాల కార్మిక వ్యవస్థ కొనసాగటం వల్ల సమాజంలో అభిష్టత పరిస్థితులు పెరుగుతాయన్నారు. అందరు తమ పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఆయాలు పాల్గొన్నారు.

## ఉరేసుకుని భవన కార్మికుడు ఆత్మహత్య



మదనపల్లి క్రైమ్, జూన్ 12, మనం న్యూస్ : ఉరేసుకుని భవన కార్మికుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం మదనపల్లి మండలంలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సు వెంకటేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం, వలసపల్లి పంచాయతీ, జ్యూస్ ఫ్యాక్టరీ వద్దనున్న కృష్ణాపురంలో కాపురం ఉంటున్న రమణ కుమారుడు బాలకృష్ణ (22) భవన కార్మికుడిగా పనిచేసి జీవనం సాగిస్తున్నాడు. ఇంతలో ఏం జరి గిందో ఏమో.. ఉదయం తను ఉంటున్న పడకగదిలోనే చీరతో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాదితున్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. భవన కార్మికుడు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని ఎస్సు వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భార్యపై భర్త దాడి



మదనపల్లి క్రైమ్, జూన్ 12, మనం న్యూస్ : భార్యపై భర్త దాడికి పాల్పడ్డ సంఘటన సోమవారం కలికిరి మండలంలో జరిగింది. ఘటనకు సంబంధించి పోలీసులు, బాధితురాలు కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సి భరినేపల్లి కు చెందిన కమలాకర్ రావు భార్య గౌతమి (36) ఆస్తినంతా భర్త అమ్మేస్తున్నాడని నిలదీయడంతో ఆగ్రహించిన భర్త ఆమెపై కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. బాధితురాలని స్థానికులు గుర్తించి 108 వాహనంలో చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసరభాగం వైద్యులు ఆమెకు మెరుగైన వైద్యం అందించడంతో కోలుకుంటుంది. ఘటనపై కలికిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్..

- 11 మందికి తీవ్ర గాయాలు

మదనపల్లి క్రైమ్, జూన్ 12, మనం న్యూస్ : ప్రయాణికుల ఆటోను ట్రాక్టర్ ఢీకొని 11 మంది తీవ్రంగా గాయపడగా వారిలో ముగ్గురి పరిస్థితి ఆందోళన కరంగా ఉంది. సోమవారం సాయంత్రం పుంగనూరు మండలంలో చోటు చేసుకున్న ఘటనపై పోలీసుల కథనం ఇలా ఉంది.. మండలంలోని ఆగస్తి గాని పల్లెకు చెందిన రాజమ్మ (50) రెడ్డప్ప(70), శేఖర్ (46) లతో పాటు మరో 8 మంది ప్రయాణికుల ఆటోలో పుంగనూరు నుండి కాటిపేరి మీదుగా ఆగస్తిగాని పల్లికి వస్తున్న సమయంలో కాటిపేరు వద్ద ట్రాక్టర్ ఆటోను వేగంగా వచ్చి ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వారిని పుంగనూరుకి కొందరిని మదనపల్లికి మరికొందరిని తరలించగా, మదనపల్లిలో రాజమ్మ,, శేఖర్, రెడ్డప్పలు చికిత్సలు పొందుతున్నారు. తక్కిన వారంతా పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటన సమాచారం అందుకున్న పుంగనూరు ఎస్సు మోహన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు



గుడిపాల, జూన్ 12, మనం న్యూస్ : గుడిపాల మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు పాల్గొన్నారు ఎమ్మెల్యే ఎంపీపీ భారీ కేకును కట్ చేసి అందరికి పంచిపెట్టారు సందర్భంగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మండల అభివృద్ధికి ఎల్లప్పుడూ శ్రమిస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయే స్వభావం కలిగిన వ్యక్తి అని అన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు ఇతర వైకాపా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను పుష్పగుచ్ఛాలను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ అముద చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి నాయకులు కృష్ణారెడ్డి జ్ఞాన జగదీష్ జనార్ధన్ రజనీకాంత్ కలయి అరసి సాయి చిట్టిబాబు శింబు సామ్యూల్ బాబు మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వైకాపా నాయకుడు సూరి జన్మదిన వేడుకలు



చంద్రగిరి, జూన్ 12, మనం న్యూస్ : వైకాపా నాయకుడు విద్యార్థి విభాగం అధ్యక్షులు సూరి ఘనంగా జన్మదిన వేడుకలు జరిగింది. సోమవారం చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చంద్రగిరి వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాకాలలో గడపగడపకు మహా పాదయాత్ర లో భాగంగా విద్యార్థి విభాగ అధ్యక్షులు సూరి పాల్గొన్నారు. చంద్రగిరి మండలంలో వైకాపాలో మంచి కార్యకర్తగా, నాయకుడిగా, చెవిరెడ్డి కుటుంబానికి అభిమానిగా ఎదిగిన సూరికి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సూరి కి పూలమాలవేసి, దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మరియు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సమక్షంలో సూరి భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నరసింగాపురం సింగిల్ విండో రైతు సేవా సహకార సంఘం చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, సుధా యాదవ్, సిద్ధిక్ భాష, పవన్, సాయి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం స్పందన అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు

- వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు.. సమస్య పరిష్కారానికి తపనతో పని చేయండి
- పరిష్కారం నాణ్యతతో ఉండాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్



చిత్తూరు, జూన్ 12, మనం న్యూస్: జగనన్న కు చెబుదాం కార్యక్రమం లో వచ్చే వినతుల పరిష్కారం పై పూర్తి నాణ్యతతో అర్జీదారునికి సంతృప్తి స్థాయిలో ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జగనన్నకు చెబుదాం, స్పందన ఏపీ సేవ, మీసేవా అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసిల్దార్లు ఎంపీడీఓ లతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు..ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినతులకు సరైన పరిష్కారం చూపడం అధికారుల బాధ్యత అని అర్జీదారులకు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని తెలిపారు .వినతుల పరిష్కారంలో భాగంగా అర్జీదారని వద్దకు వెళ్లేటప్పుడు ముందస్తుసమాచారం ఇవ్వాలని పరిష్కారం కోసం సంబంధిత శాఖ చేపడుతున్నచర్యలపై పూర్తి సమాచారం అందించడం ద్వారా అర్జీదారునికిసమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అవగాహనఉంటుందన్నారు. అర్జీదారుడి సమస్య సంబంధిత శాఖకు సంబంధంలేని పక్షం లో నిర్ణీత గడువు ముగిసిన తర్వాత కాకుండా వెంటనే సంబంధిత శాఖకు అర్జీని పంపాలని ఈ విషయం లో టెక్నికల్ గా ఉన్న సమస్యల పరిష్కారానికి రెండు రోజుల్లో పరిష్కారం చూపాలని టెక్నికల్ సిబ్బందిని చేసి ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ ఎన్. రాజశేఖర్, జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇరిగేషన్ ఎస్సీలు చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్థక శాఖల అధికారులు మురళీ ధర్, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్,డి ఆర్ డి ఏ,మెప్మా,డ్వామా పీడీలు తులసి,గంగా భవాని,రాధమ్మ డిపిఓ లక్ష్మి ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్పందనకు 231 అర్జీలు



చిత్తూరు, జూన్ 12, మనం న్యూస్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, డి.ఆర్.ఓ ఎన్. రాజశేఖర్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డిలతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 231 అర్జీలు రాగా, ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు.....

రెవెన్యూ శాఖకు సంబంధించి 148, వైద్య మరియు ఆరోగ్య శాఖ 2, హౌసింగ్ శాఖ4 , డ్వామా 1, ప్రోబొషనరీ ఎక్స్ సైజ్2, పోలీసు శాఖ 1, ఐ సి డి ఎస్ 1, ఐ ఓ సి ఎల్ 1, జిల్లా ఎంప్లాయ్ మెంట్ 1, జిల్లా కోర్డినేట్ 2, డి ఎస్ ఎల్ ఓ 1, ట్రెజరీ శాఖ 1 , జిల్లా విద్యాశాఖ 2 ,పోస్కా 1, నగర పాలక సంస్థ 2, మండల్ పరిషత్ 2, పంచాయత్ రాజ్ 1, షుగర్ కేన్1, సోషల్ వెల్ఫేర్ 1, నేషనల్ హైవే1, పింఛన్లు, రేషన్ కారడ్స్ 55 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓకు తమ వినతులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా డి.ఆర్.ఓను మరియు జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



పూతలపట్టు, జూన్ 12, మనం న్యూస్ :పూతలపట్టు సచివాలయం నందు సోమవారం పూతలపట్టు వైసీపీ నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ పద్ధతిన పని చేస్తున్న వారిని పర్మనెంట్ చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ కాలేజీ సిబ్బంది అహమద్ బాషా, దత్తాత్రేయ, సుభాషిణి, మెడికల్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వంశీ కృష్ణ, శ్రీనివాసులు, సెల్వ రాజ్, జీవాలక్ష్మి,సురేంద్ర మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు జైజై జగన్ అని నినాదాలు చేస్తూ మరల మన జగనన్న ముఖ్యమంత్రి కావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ కృష్ణారెడ్డి,డాక్టర్స్ ప్రియాంక, ప్రవీణ, వైసీపీ నాయకులు దయా సాగర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, చిట్టిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ప్రొఫెసర్ విద్యాసాగర్, లోకేష్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అందరికీ స్వీట్స్ పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

## ముగిసిన శ్రీ మారెమ్మ తల్లి పొంగళ్ళు మహోత్సవాలు

నందలూరు, జూన్ 12, మనం న్యూస్: నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అదే గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ తల్లి పొంగళ్ళు మహోత్సవాలు, సోమవారం అమ్మవారికి పాలాభిషేకం కార్యక్రమం తో ముగిశాయి. గ్రామ పురోహితులు బండాత్మకూరు శివ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మారెమ్మ తల్లికి అంజి స్వామి, నాగేంద్ర, మంచి కంటి నారాయణలు ప్రత్యేక పూలు, నగలతో అత్యంత సుందరంగా అలంకరణ గావించారు. ముగింపు కార్యక్రమాలలో దుర్గారెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసాచారి, హస్తవరం రాజారెడ్డి, గిద్దలూరు సుబ్బ నర్సయ్య, సింగమాల సుబ్బరామిరెడ్డి, చాపల వెంకట సుబ్బయ్య, మద్దిలేటి, మారం రెడ్డి చంగల్ రాయుడు, చొప్ప నరసింహారెడ్డి, నాగిరెడ్డి పల్లె గ్రామ ప్రజలు, భక్తులు, ఇతర గ్రామాల వారు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించండి

- ఎమ్మెల్సీలు భరత్, కంచర్ల శ్రీకాంత్



శాంతిపురం, జూన్ 12, మనం న్యూస్: మండల సచివాలయ కేంద్రంలో ఓటర్ల నమోదు ప్రక్రియ పై అవగాహన సదస్సు నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల బిఎల్వోలు ఓటర్లు నమోదు తొలగింపు అంశాలను పారదర్శకంగా చేయాలని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లు అధికారులకు సూచించారు. సోమవారం ఇద్దరు ఎమ్మెల్సీలు శాంతిపురం మండల సచివాలయంలో నిర్వహించిన అధికారిక బీఎల్వోల సమావేశంలో పాల్పంచుకున్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో జనన, మరణాల చేర్పులు తొలగింపులపై బీఎల్ఓ లకు పలు సూచనలు చేశారు. రానున్న ఎన్నికలలో యువత ఉద్యోగస్తులు ప్రజలకు ఓటింగ్ పై అవగాహన కల్పించాలని ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ ఎస్ హేమమాలిని, తహసిల్దారు కౌలేష్, మండల పరిషత్, మండల రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, నాలుగు మండలాల బిఎల్వోలు పాల్గొన్నారు.

## మంత్రి మెరుగు నాగార్జునకు ఘనస్వాగతం

- ఏపీ బిషప్ కౌన్సిల్



తిరుపతి ప్రైస్క్లబ్, జూన్ 12, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మెరుగు నాగార్జున , తిరుపతికి విచ్చేయు సందర్భమున రేణిగుంట విమానాశ్రయంలో మంత్రి కి ఏపీ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ వై ప్రవీణ్ ఆధ్వర్యంలో మంత్రికి పుష్పగుచ్చానందించి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ మాత్యులు డాక్టర్ మెరుగు నాగార్జున ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఎం జీవరత్నం రెడ్డి జ్ఞానేశ్వర్ రెడ్డి దేవసహాయం తదితరులు రేణిగుంట విమానాశ్రయం నందు పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు.

## జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమం



చంద్రగిరి, జూన్ 12, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక సోమవారం చంద్రగిరిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారిణి శ్రీ వరం లలిత కుమారి ఆధ్వర్యంలో 2023--2024సం జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ కమిషన్ మెంబర్ ఆనంద ప్రకాష్, తహశీల్దార్ శిరీష, జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి, ఎంపీపీ మామిలి రెడ్డి హేమేంద్ర కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎంఈఓ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నతి కోసం ప్రతి సంవత్సరం మూడు జతల యూనిఫాంలు, షూలు , సాక్సులు, బ్యాగు, నోటు పుస్తకాలు, బెల్టు, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. తహశీల్దార్ శిరీష విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, విద్యార్థులం దరూ చక్కగా చదువుకొని భవిష్యత్తులో భారతదేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. చంద్రగిరి మండలంలో జగనన్న విద్యా కానుక కిట్లను దాదాపు 4577 మంది విద్యార్థులకు వారి వారి పాఠశాల నందు అందివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సుజాత, మాధవ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకట రమణారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేంద్రగుంటలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘన స్వాగతం







- గడప గడపకు మహా పాదయాత్రకులో పాల్గొన్న మోహిత్ రెడ్డి
- నేంద్రగుంట నుండి బందార్లపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ

పాకాల, జూన్ 12, మనం న్యూస్ :వైసీపీ యువనేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాకాల మండలంలో నేటి నుంచి గడప గడపకు మహా పాదయాత్ర ప్రారంభం సందర్భంగా వైసీపీ శ్రేణులు నేంద్రగుంట నుంచి బందార్లపల్లి వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు.పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు వెయ్యి బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 12 కిలోమీటర్ల మేర బైక్ ర్యాలీ సాగింది. ఈ బైక్ ర్యాలీలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. వందల బైక్ లతో రహదారులు రద్దీగా మారాయి. పాకాల మండలంలో గడప గడపకు మహా పాదయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి భారీ బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. పాకాల చేరుకున్న సందర్భంగా భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు భారీ గజమాలతో పార్టీ నాయకులు సత్కరించారు. తరలివచ్చిన ప్రజానీకానికి మోహిత్ రెడ్డి అభివాదం చేశారు.అనంతరం నేంద్రగుంట నుంచి బయలుదేరిన భారీ బైక్ ర్యాలీ ఉదయం 11 గంటలకు బందార్లపల్లి గ్రామానికి చేరుకుంది. గ్రామ ప్రజలు, ఆడపడుచులు మోహిత్ రెడ్డికి హారతులు పట్టి ఆహ్వానం పలికారు. స్థానిక ఆలయాల్లో మోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు మాహా పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి గడపకు వెళ్లిన మోహిత్ రెడ్డి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధిని మోహిత్ రెడ్డి వివరించారు.రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమానికి వైఎస్ జగన్ ప్రభుత్వం సంకల్పించిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వైపరీత్యాలు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచిన గొప్ప నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూతల పట్టు లోకనాథం, వైస్ ఎంపీపీలు చెన్నకేశవ రెడ్డి, రహీమ్ నాగుర్బీ, మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, పాకాల డివిజనల్ అధ్యక్షులు నంగా కపిలేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ గౌతమి వినాయక, సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ ఇమ్రాన్, ఎంపిడిఓ రమేష్, మండల తహసిల్దార్ భాగ్యలక్ష్మి, సచివాలయం సిబ్బంది, రెవెన్యూ, విద్యుత్ శాఖ సిబ్బందిపాల్గొన్నారు.

## హంగ్రీ ఫుడ్ కోర్ట్‌లో అభిమానులతో సప్తగిరి త్వరలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి

- నారా చంద్రబాబు, లోకేష్ పార్టీ పెద్దల ఆశీస్సులు మెండుగా ఉన్నాయి
- అందరి అభిమానంతో ఇంతటి స్థాయికి ఎదిగా
- హంగ్రీ ఫుడ్ కోర్ట్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సప్తగిరి ప్రసాద్



తిరుపతి, జూన్ 12, మనం న్యూస్ : నూతనంగా ఏర్పాటు చేసిన హంగ్రీ ఫుడ్ కోర్ట్ లో ప్రముఖ హాస్యనటుడు హీరో సప్తగిరి ప్రసాద్ హంగ్రీ ఫుడ్ కోర్టు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులతో త్వరలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నానని, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ నేత కార్యదర్శి లోకేష్ బాబు ఆశీస్సులు మెండుగా ఉన్నాయనీ అందరి అభిమానాలతో ఇంతట స్థాయికి ఎదిగా. చంద్రబాబు లోకేష్ పార్టీ పెద్దలు ఆశీర్వదిస్తే తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటా. వారి ఆదేశాల మేరకు దళితుల కోటాలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎక్కడికైనా పోటీకి సిద్ధంగా ఉంటా. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని సినీ హీరో కమెడియన్ డాక్టర్ సప్తగిరి ప్రసాద్ తన అభిప్రాయాలను మీడియా ముందు వెల్లడించారు. తిరుపతి బైరాగి పట్టెడల్లో స్నేహితుడు సారా ఆస్పత్రి అధినేత డాక్టర్ రణధీర్ రాజు తమ్ముడు డాక్టర్ వాసుదేవ కొత్తగా ప్రారంభించిన హంగ్రీ ఫుడ్ కోర్ట్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ హాజరై రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానం గా డాక్టర్ సప్తగిరి మాట్లాడుతూ గత ఎన్నికల్లోనే రాజకీయాలకు వచ్చే అవకాశం ఉన్న పెద్దల ఆశీస్సులు లేనందువల్ల రాలేకపోయాను అన్నారు. వచ్చే ఎన్నికల్లో పెద్దల ఆశీస్సులతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నాను అని ప్రధానంగా తెలుగుదేశం పార్టీ అంటే ఎంతో ఇష్టమని చంద్రబాబు నాయుడు పరిపాలన ఎంతో బాగుంటుందన్నారు. చిత్తూరు జిల్లా ఐరాల మండలంలో ఓ పేద కుటుంబంలో పుట్టానని పుంగనూరులో చదువుకున్నానని ఉమ్మడి తిరుపతి జిల్లాల్లో అందరి అభిమానాలతో ఓ చిన్న క్యారెక్టర్ నుంచి ఇంతలా హీరో కమెడియన్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నా మిత్రులు ప్రారంభించిన సారా హాస్పిటల్ హంగ్రీ ఫుడ్ కోర్ట్ రెస్టారెంట్ ను ప్రారంభోత్సవానికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కరోనా తర్వాత చాలామంది హోటల్ రెస్టారెంట్లు ఫుడ్ ను అవాయిడ్ చేస్తున్నారని అయితే ఈ రెస్టారెంట్లో తన మిత్రులు డాక్టర్లు రణధీర్ రాజు వాసుదేవ ఆధ్వర్యంలో ఈ రెస్టారెంట్ నడపడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాన్ వెజిటేరియన్ విజిటేరియన్ రుచికరమైన భోజనాలతో పాటు అన్ని రకాల ఐస్ క్రీమ్స్ బర్గర్ తక్కువ ధరలకే అందుబాటులో ఉంచడం అద్భుతం అన్నారు. దీనితోపాటు ఎలక్ట్రిక్ మోటార్ వెహికల్స్ కు ఉచితంగా రీఛార్జి చేసే సౌకర్యాలు కల్పించడం మరింత ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలే కాకుండా ఉమ్మడి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే 250 హైదరాబాద్ కి వెళ్లి క్రమశిక్షణ నిజాయితీతో సినీ పరిశ్రమంలో ఒక్కొక్క అడుగులు ముందుకు వేస్తూ ఈ స్థాయికి వచ్చానన్నారు. అదే క్రమంలో రాజకీయాల్లోకి కూడా వస్తానన్నారు. అనంతరం రెస్టారెంట్ యజమానులు డాక్టర్ రణధీర్ రాజు డాక్టర్ వాసుదేవ మాట్లాడుతూ డాక్టర్ సప్తగిరి ప్రసాద్ చిన్ననాటి నుంచి స్నేహితుడని ఫుడ్ ఐటమ్స్ లో రాజీ పడేవాడు కాదని రుచికరమైన ఆహారాన్ని ప్రతి ఒక్కరికి అందించాలని సూచనలు సలహాలు ఇచ్చేవాడని తెలిపారు. డాక్టర్ సప్తగిరి సూచన సలహా మేరకు ఫుడ్ కోర్ట్ రెస్టారెంట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజంపేట ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి నారా లోకేష్ సాటి కారు

- మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి

సిద్దవటం, జూన్ 12, మనం న్యూస్: రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి,ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సాటికారని సిద్దవటం మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏకుల రాజేశ్వరి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం భాకరాపేటలో ఆమె మాట్లాడుతూ.. రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి మంచి మనసున్న వ్యక్తిగా ప్రజల మనసుల్లో స్థిర స్థాయిగా నిలిచారన్నారు. మల్లికార్జున రెడ్డి టిడిపి పార్టీ నుండి ఒక్క రూపాయి కూడా ఆశించకుండా తన సొంత డబ్బులతో అత్యధిక మెజారిటీతో టిడిపి ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. టిడిపి పార్టీలో ప్రజలకు మేలు జరగనందుకే మేడా మల్లికార్జున రెడ్డి ఓ మంచి వ్యక్తి అని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి పార్టీలోకి ఆహ్వానించారన్నారు. మల్లికార్జున రెడ్డిని నారా చంద్రబాబు, లోకేష్ గాని మరి ఎవరైనా విమర్శించినా కూడా ఆయనకు సాటి కారన్నారు. ఉమ్మడి కడప జిల్లా,జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడిచాడన్నారు.అమర్నాథరెడ్డి వైయస్సార్ కుటుంబంలో ఒకరుగా నిలిచారన్నారు.అమర్నాథ్ రెడ్డి భూములు గాని ఆస్తులు గాని పాత ఆస్తులే గాని కొత్తగా సంపాదించింది ఏవి లేవన్నారు. చంద్రబాబు నాయుడు నారా వారిపల్లెలో రెండు ఎకరాల భూమి చిన్న గుడిసెలో ఉన్నవారు ప్రజల సొమ్ము దోచుకోకుంటే ఇవాళ ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయన్నారు.ఆకేపాటి అమర్నాథరెడ్డి,మల్లికార్జున రెడ్డిలు దోచుకున్నారా,లేక చంద్రబాబు నాయుడు దోచుకున్నారా,అని ప్రజలే గమనిస్తున్నారన్నారు.లోకల్ నాయకులు గానీ,పై ఉండే నాయకులకు గానీ మేడా మల్లికార్జున రెడ్డిని,ఆకేపాటే అమర్నాథరెడ్డిని విమర్శించే అర్హత ఎవరికీ లేదన్నారు.మేడా మల్లికార్జున రెడ్డిని గాని ఆకే పార్టీ అమర్నాథ్ రెడ్డిని గాని మరోసారి విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రజల అండదండలతో 2024 ఎన్నికల్లో రాజంపేటలో వైసిపి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఖాయమని ఆమె చాలెంజ్ విసిరారు. కార్యక్రమంలో వైకాపా మండల రైతు మిత్ర ఏకుల రామచంద్రారెడ్డి కాడే రమణ సుదర్శన్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్పందన అర్జీదారులకు అన్నదానం



నంద్యాల ప్రతినిధి, జూన్ 12, మనం న్యూస్ : నంద్యాల జిల్లా కలెక్టర్/రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ మనజిర్ జిలానీ సామూన్ గారి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి అర్జీలు అందజేయడానికి విచ్చేసే అర్జీదారులకు ఏర్పాటు చేసే ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా అధికారులు మెప్మా పీడీ, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ నాగరాజు, జిల్లా లెప్రసి అధికారి డా.బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి తదితరులు ముఖ్య అతిధులుగా హాజరై అర్జీదారులకు అన్నం పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు,మేనేజింగ్ కమిటీ మెంబర్ ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి ప్రజలు, అర్జీదారులు వస్తుంటారని, అటువంటి వారి కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దాతల సహకారంతో ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## బాల కార్మికులు లేకుండా చేయాల్సిన బాధ్యత మన అందరిదీ





- జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్

చిత్తూరు, జూన్ 12, మనం న్యూస్ : బాల కార్మకులు లేకుండా చేయవలసిన బాధ్యత మనందరి పై ఉందని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక గాంధీ సర్కిల్ నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్, కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఓం కార్ రావు తో కలసి ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 12 న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వందకు వంద శాతం బాల కార్మకులు లేకుండా చేయవలసిన బాధ్యత మనందరి పై ఉందని, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన పెంచాలసిన బాధ్యత కూడా మనందరి పై ఉందన్నారు. 14 సంవత్సరంలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవ్యతిరేకమన్నారు. పిల్లలు చదువుకుంటే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణా కుమార్ మాట్లాడుతూ బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.2000 సంవత్సరం నుండి బాల కార్మికులను తగ్గించడంలో ప్రపంచం స్థిరమైన పురోగతిని సాధిస్తోందన్నారు. 14 సంవత్సరం లోపు పిల్లలు పనులలో ఉంటే వారిని గుర్తించి బడిలలో చేర్పించాలన్నారు. పిల్లలను బాల కార్మికులుగా పనిలో పెట్టుకుంటే చట్టవ్యతిరేకమని అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.14 సవత్సరాల లోపు పిల్లలు బడి మానివేయకుండా చూడాలని, పిల్లలు పనిలో కాదు,బడి లో ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో కొన్ని గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన అప్పుడు అంగన్ వ్వాడి కేంద్రాలు కావాలని మా దృష్టికి వచ్చాయని, గిరిజన గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు కూ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు చూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా ఇంఛార్జి అధికారి కె. ఓంకార్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు కార్మిక శాఖ కమిషనర్, విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా లో జూన్ 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకూ బాల కార్మిక వ్యతిరేక మాసం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా జరిగిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఇద్దరు బాల కార్మికులను గుర్తించి సంబంధిత యాజమానుల పై చట్ట పరమైన కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. యజమానులు ఎవరు ఈ వ్యవస్థను ప్రోత్సహించిన వారికి జరిమాన మరియు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు.అనంతరం బాల కార్మిక వ్యవస్థ కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి,మరియ సీనియర్ సివిల్ జడ్జి జెండా ఊపు ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ చర్చి వీధి, పొన్నెమ్మ గుడి,యం ఎస్ ఆర్ సర్కిల్ ద్వారా గాంధీ విగ్రహము చేరుకొని,మానవ హారం నిర్వహించి, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి జగదీష్ బాబు, దిశ ఎస్ప్ను నాగ చైతన్య, సీడీపీఓ నిర్మల, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీలు రామ కృష్ణ రెడ్డి అంగన్ వ్వాడి కార్యకర్తలు, కార్మికులు, పార లీగల్ వలంటర్స్ మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

- జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి

నంద్యాల, ప్రతినిధి, జూన్ 12, మనం న్యూస్ : నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి 95 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్ తగాదాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.బేతంచర్ల పట్టణానికి చెందిన ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఒక ఉద్యోగి కరెంట్ షాక్ తగలడం వలన కింద పడి ఆపరేషన్ జరిగి నడవలేని స్థితిలో పోలీసు స్పందన కార్యక్రమానికి రాగా సదరు వ్యక్తి సమస్యను స్వయంగా తెలుసుకొనుటకు జిల్లా ఎస్పీ తన చాంబర్ నుండి బయటికి





వచ్చి సమస్యను విని త్వరలో పరిష్కరిస్తానని సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశించడం జరిగింది.ఫిర్యాదులపై అదికారులు తీసుకున్న చర్యలను జిల్లా కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని మరియు ప్రతి సోమవారం ప్రతి పోలీసు స్టేషన్ మరియు సర్కిల్ ఆఫీసులలో డి.ఎస్.పి ఆఫీసులలో స్పందన కార్యాక్రమం నిర్వహించి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. నంద్యాల జిల్లా ఎస్పీ స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం ధేవస్థానం వారిచే భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్ , సీఐ దస్తగిరి బాబు , దిశ పోలీసు స్టేషన్ ఎస్ఐ దనమ్మ పాల్గొన్నారు.

## రేపటి నుండి 16 వరకు పోలీస్ శాఖలో డ్రైవర్ పోస్టులకు ఇంటర్వ్యూ


చిత్తూరు, జూన్ 12, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, ఆదేశాల మేరకు జిల్లాలోని దిశా పోలీస్ స్టేషన్‌లో 06 ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్ ఖాళీలను భర్తీ చేయుటకు ఇటీవల కాలంలో చిత్తూరు పోలీసులు, డ్రైవింగ్ లైసెన్స్ ఉండి ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటన లో తెలిపగా, 311 మంది డ్రైవర్ ఖాళీలకు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు చిత్తూరు పట్టణములో ప్రశాంత్ నగర్ లోని డిస్ట్రిక్ట్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు 14-06-2023 నుండి 16-06-2023 వ తేదీ వరకు డ్రైవింగ్ టెస్ట్ ను నిర్వహిస్తారని, కావున దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ఒరిజినల్ ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, క్యాస్ట్ సర్టిఫికెట్స్, స్టడీ సర్టిఫికెట్స్ మరియు మార్క్స్ లిస్టును తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. అభ్యర్థులకు గమనిక: మీరు ఏ సమయంలో ఏ తేదీన డ్రైవింగ్ పరీక్షకు హాజరవ్వలనేది పోలీసు వారు మీ దరఖాస్తు సమయంలో మీరు పొందుపరిచిన మీ మొబైల్ నెంబర్ కు సందేశం పంపుతారు. ఇది గమనించి మీకు ఏ తేదిలో పరీక్ష నిర్వహిస్తారో ఆయా తేదిలలో మాత్రమే హాజరవ్వాలన్నారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది

- ప్రజలకు ఆపద్బాంధవుడుగా ఉంటాను శ్రీకాంత్ రెడ్డి
- జన్మదిన వేడుక జరుపుకున్న శ్రీకాంత్ రెడ్డి

ఆదోని, జూన్ 12, మనం న్యూస్ : ప్రజలకు ఆపద్బాంధవుడుగా నిలుస్తూ, వారి బాగోగులు చూసుకునేటటువంటి నమ్మకమైన వ్యక్తి ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రజా నాయకుడు ఏసీ శ్రీకాంత్ రెడ్డి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. సోమవారం శ్రీకాంత్ రెడ్డి దాదాపుగా నాలుగు వేల మందితో జన సందేశం వేలాదిమంది జన సందోహంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఆదోని నియోజకవర్గం అభివద్ధిలో కుంటుపడుతుంటే దౌర్జన్యాలకు దందాలకు ప్రజలు విసిగిపోతున్న అన్నారు ప్రజలు మూడవ వ్యక్తి కావాలని ప్రజలు కంటున్న కలలు ఈ వేడుకలకు హాజరైన జనాన్ని చూస్తుంటే అర్థమవుతుంది. జన్మదిన వేడుకలకు అనుకున్న దానికన్నా జనసంఖ్యను మించి అధిక సంఖ్యలో జనాలు తరలి రావడంతో శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతులను దష్టిలో లేకుండా కేవలం సాటి మనిషి అన్న ఒకే ఒక నెపంతో గౌరవాన్ని ఇస్తూ తన మంచితనాన్ని చాటుకుంటున్నారు. సామాన్య ప్రజల కడుపు కొట్టి ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు.. సామాన్య ప్రజల కుటుంబాలు ఏ విధంగా అభివద్ధి చెందుతున్నాయన్నదే ముఖ్యమని ఆయన చెప్పుకొస్తున్నారు. శ్రీకాంత్ రెడ్డి మంచితనానికి మారుపేరని, చరిత్రగాంచిన ఆదోని నియోజకవర్గం అభివద్ధి ఆమడ దూరంలో ఉంటుందని గుండె ధైర్యమున్న శ్రీకాంత్ రెడ్డికి మేమున్న మీ వెంట అంటూ వామపక్ష పార్టీల నాయకులు సామాన్య ప్రజలు భరోసానిస్తున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేది ఖాయమని,ఆదోని ప్రాంతానికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని తన మనసులో మాటను తేల్చి చెప్పారు. శ్రీకాంత్ రెడ్డి ఒక వ్యక్తి కాదని శక్తి అన్న విషయాన్ని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల బాగోగులు కోరేటటువంటి శ్రీకాంత్ రెడ్డి దమ్ము ధైర్యం ఉన్నవాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. వేలాదిమంది జన సందోహంలో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ కేకులు కట్ చేసి పంచుకున్నారు. శ్రీకాంత్ రెడ్డి కి పూల వర్షం కురిపిస్తూ చాలువ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యులు సిపిఐ ,ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కలుబావిరాజు, ఆర్సిసి రాష్ట్రనాయకుడు కమ్మరచేడు బసవ రాజు కుమార్ స్వామి, వెంకటరాముడు,బద్రి స్వామి, వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ నూతన ఏఈగా బాధ్యతలు చేపట్టిన డివి. కృష్ణలత



నందికొట్కూరు టౌన్, జూన్, 12, (మనం న్యూస్) : నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీలో సాధారణ బదిలీపై వచ్చిన మున్సిపల్ ఉద్యోగి డివి. కష్ణ లత సోమవారం విధుల్లో చేరారు. గతంలో కర్నూల్ కార్పొరేషన్ ఉద్యోగిగా పని చేస్తూ సాధారణ బదిలీగా నందికొట్కూరు మున్సిపల్ ఏఈగా బాధ్యత చేపట్టారు. అనంతరం డివి. కష్ణ లత మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివద్ధికి కషి చేస్తానని మున్సిపల్ సిబ్బందికి అన్ని విధాలుగా తమ సహకారాన్ని అందిస్తామన్నారు.

## మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం





- జేఈవో సదా భార్గవి
- విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించి జగనన్న విద్యా కానుక పంపిణీ చేసిన జేఈవో

తిరుపతి(టీటీడీ), జూన్ 12, మనం న్యూస్: విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహార ఆహారం అందించడానికే టీటీడీ తన విద్యా సంస్థల్లో స్వయంగా మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహిస్తోందని జేఈవో సదా భార్గవి చెప్పారు. శ్రీ గోవిందరాజస్వామి ఉన్నత పాఠశాల లో సోమవారం ఆమె విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభించి, జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో కూడా లేని తరహాలో టీటీడీ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు చక్కని వాతావరణం, వసతులు కల్పించినట్లు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. టీటీడీ విద్యా సంస్థల్లోని 3 వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ద్వారా నాణ్యమైన ఆహారం అందించడానికి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవోఎవి ధర్మారెడ్డి ఎంతో సహకరించారని ఆమె చెప్పారు. డిఈవోడాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, గత నాలుగేళ్ళుగా జేఈవో సదా భార్గవి నేతృత్వంలో టీటీడీ విద్యా సంస్థల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. విద్యా సంస్థల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య, ఎస్జీఎస్ కళాశాల ప్రిన్సిపల్ వేణు గోపాల్ రెడ్డి, ఎ ఈవో ఈశ్వరయ్య, క్యాటరింగ్ ఆఫీసర్ విజయ భాస్కర్, ఎస్ వి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెడ్డెమ్మ, కోదండ రామ స్వామి ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర బాబుతో పాటు పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీలో పకడ్బందీ చర్యలు చేపట్టండి





- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలానీ సమూన్

నంద్యాల ప్రతినిధి, జూన్ 12, మనం న్యూస్ : 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీలో మిస్ మ్యాచ్ కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలానీ సమూన్ హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలకు జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరానికి మంజూరు చేసిన జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా పకడ్బందీగా పంపిణీ చేయాలని సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్లు, తరగతి ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసిన ద్విభాషా (బైలింగ్వల్ టెస్ట్ బుక్స్) ఇంగ్లీష్ - తెలుగులో ముద్రించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్ క్లాత్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగులను కలెక్టర్ పరిశీలిస్తూ మిస్ మ్యాచ్ కాకుండా జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు పంపిణీ చేసే బైలింగ్వల్ టెస్ట్ బుక్స్ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. 10వ తరగతి చదివే విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు మీడియంల వారీగా వచ్చిన పాఠ్య పుస్తకాలను విడివిడిగా సక్రమంగా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే విద్యార్థులకు ఇస్తున్న రాగి జావను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకు అందజేస్తూ తను కూడా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక పంపిణీ





డోన్, జూన్ 12, (మనం న్యూస్) : డోన్ పట్టణం, పాతపేట నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజేష్, మండల అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, వైస్ చైర్మన్ హరికిషన్, జాకీర్ హుస్సేన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రుడు మాట్లాడుతూ నేడు చదువుతున్న విద్యార్థులకు మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యాభివద్ధికి ఎంతో కషి చేస్తున్నారన్నారు. 4 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం కూడా యూనిఫాం, నోట్ బుక్స్, బెల్టులు, టెక్ట్స్ బుక్స్, షూస్, సాక్స్ తో పాటు డిక్షనరీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతేగాక అమ్మ ఒడి కార్యక్రమంలో ప్రతి సంవత్సరం రు.13000లు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యా యులు వెంకటసుబ్బారెడ్డి, శివప్రసాద్, వెంకటరమణ, సుబ్బారెడ్డి , రవిశేఖర్, లక్ష్మయ్య, వెంకట లక్ష్మీ, లక్ష్మీ కాంత రెడ్డి సంజీవరెడ్డి శివన్న సుబ్బరాయుడు, శ్రీనివాసులు ,జయసుబ్బా రాయుడు, లీలావతమ్మ, రాధ, దేవేంద్రప్ప, బాను ప్రకాష్ రెడ్డి, ఆదినారాయణ, భారతి, బాబు అల్లిపీరా, మద్దిలేటి, సుబాన్, సురేష్, మధుసూదన్ రెడ్డి, విజయ కుమార్, భూకాంత రెడ్డి, శ్రీనివాసులు,ఎస్తేరమ్మ, లక్ష్మి ప్రభావతి,భాను, ప్రసాదరావు,రవీంద్ర శర్మ,సిఆర్పి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారంగా చేస్తున్న ప్రవేట్ విద్యా సంస్థలను అరికట్టాలి




ఎమ్మిగనూరు, జూన్ 12, మనం న్యూస్ : పట్టణంలో ఉన్నా ప్రవైట్, కార్పొరేటు విద్యా సంస్థలు విచ్చల విడిగా నానా రకాల బుక్స్, డ్రెస్, స్కూల్ ఫీజులు పేరుతో దోపిడీ చేస్తూ విద్యాను వ్యాపారం చేస్తున్నా ఆయా విద్యా సంస్థలను కట్టడి చేయాలి అని పీడీయస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్,యూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఉదయ్, బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ సమైక్య జిల్లా కార్యదర్శి శేఖర్ నాయుడు, పియస్ యూ జిల్లా కార్యదర్శి సురేష్, అర్ పి యస్ఎఫ్ జిల్లా నాయకులు ఆఫ్రిద్ ఎంఈఓ కార్యలయం ముందు ఆందోళనా చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో ప్రవైట్, కార్పొరేటు విద్యా సంస్థలు యాజమాన్యాలు జీవో నెంబర్ 1ను అమలు చేయకుండా వేలకువేలు ఫీజులు వసూలు చేస్తున్నారు ఒకే భవనంలో ఇంటర్ కాలేజి మరియు స్కూల్ పెట్టి ప్రభుత్వ అధికారులను మరియు విద్యార్థులను మోసం చేస్తున్నారు చాలా వరకు పాఠశాలకు సొంత భవనాలో కాకుండా సెడ్లు లో పాఠశాలను నడుపుతున్నారు. కొన్ని పాఠశాలకు ఫైర్ అనుమతులు కూడా లేవు తమ స్కూల్ లో బుక్స్ తీసుకోవాలి హుకం జారీ చేస్తున్నరు ఇలాంటి వాటిపై జిల్లా విద్యా అదికారులు చర్యలు తీసుకోవాలి లేని యెడల దశల వారిగా ఆందోళనా చేస్తాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్మాయేలు, రాజు, ఉసేన్, నవీన్, కష్ణ, అఖిల్ తదతరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ



నందికొట్కూరు టౌన్, జూన్ 12, (మనం న్యూస్) : నందికొట్కూరు పట్టణంలోని వడ్డేపేట వీధి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న జగనన్న విద్యా కానుక కార్యక్రమానికి హెచ్.ఎం మహబూబ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కౌన్సిలర్ బోయ జయమ్మ పాల్గొన్నారు. అనంతరం జగనన్న విద్యా కానుక లో భాగంగా. విద్యార్థిని, విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ బోయ జయమ్మ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులను కోరడం జరిగినద.ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ బోయ శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం

- స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కండి
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల ప్రతినిధి, జూన్, మనం న్యూస్ : స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటర్లో స్పందన కార్యక్రమం అనంతరం అంతర్జాతీయ రక్తదాన దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి నిర్వహించే స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. స్వచ్ఛంద రక్తదాన ఉద్యమానికి మద్దతుగా ఆళ్లగడ్డ, బేతంచర్ల, నంద్యాల తదితర అన్ని మండల కేంద్రాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు ఏర్పాటు చేసి రక్తదానంపై అవగాహన ర్యాలీలు సదస్సులు నిర్వహించి ప్రమాణ స్వీకారం కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం పురస్కరించుకొని నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి తెలిపారు. అంతకుముందు రక్తం గ్రూపులు, రక్తదాన ప్రక్రియను కనిపెట్టిన శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్ స్టైనర్ గారి చిత్రపటానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధికారుల చేత స్వచ్ఛంద రక్తదాన ఉద్యమానికి మద్దతుగా జిల్లాధికారులందరూ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా లెప్రసి అధికారి డాక్టర్ బాలాజీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫరుల్లా, రెడ్ క్రాస్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాషతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులను నాణ్యతతో వేగంగా పరిష్కరించండి

- అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో సమస్యలను పరిష్కరించండి
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, జూన్ 12, మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకొని ఎప్పటికప్పుడు వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి, డిఆర్ఓ పుల్లయ్య, జిల్లాధికారులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తును నాణ్యతతో వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యను పారదర్శకంగా అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. స్పందన కంటే మెరుగ్గా ఉండేలా జగనన్నకు చెబుదాం కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారని నమోదైన దరఖాస్తులను 24 గంటల్లో ఓపెన్ చేసి అంగీకరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొన్ని వినతులు : 1)గోస్పాడు మండలం ఒంటివెలగల గ్రామంలో ఎస్సీ కులస్థులమైన 90 కుటుంబాల వారం ఎంతో కష్టపడి సీఎస్సై చర్చిని నిర్మించుకున్నామని, ప్రస్తుతం 167కే రోడ్డు నిర్మాణంలో చర్చి సగ భాగం పోయే అవకాశం ఉన్నందున రోడ్డు నిర్మాణము 10 మీటర్లు తూర్పు వైపునకు మళ్ళించి మా సమస్య ను పరిష్కరించాలని కోరుతూ ఒంటివెలగల గ్రామ ఎస్సీ కులస్థులు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.2) డోన్ మండలం కమలాపురం గ్రామ వాస్తవ్యుడు ఎన్.లక్ష్మి శేఖర్ కుమార్తె ఎన్. లక్ష్మి సాహిత్యకు ప్యాపిలిలో డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతికి ప్రవేశ పరీక్ష రాస్తే తనకు 37/50 మార్కులు వచ్చినప్పటికీ సీట్ రాలేదని... నా కూతురికి గురుకుల పాఠశాల యందు సీటు ఇప్పించాలని కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.3) జూపాడుబంగ్లా మండలం తంగెడంచ గ్రామ కాపురస్తురాలు ఎం.మల్లేశ్వరి మద్దిలేటి నాకు ఇద్దరు పిల్లలు నాకు ఆరోగ్యం సరిగ్గా లేక కాళ్ళు, చేతులు పని చేయడం లేదని...నా భర్త నన్ను, నా పిల్లలను పోషించకుండా వదిలివేసి వెళ్లారని పెన్షన్ మంజూరు చేసి నాపిల్లలను ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 235 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విత్తిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, జిల్లాస్థాయి ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# గౌడ కులస్తులకు సబ్సిడీ రుణాలివ్వాలి



- గౌడ సంఘం మండలాధ్యక్షులు తిరుపతి గౌడ్

చిగురుమామిడి, జూన్ 12 (మనం న్యూస్): బిసి సామాజిక వర్గానికి చెందిన కులాల వృత్తుల రక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయల రుణం ఇవ్వడం సంతోషమే కానీ గౌడ సామాజిక వర్గాన్ని అందులో చేర్చకపోవడం బాధాకరమని గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌడ కులాన్ని కూడా లక్ష రూపాయల రుణ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రమాదంతో కూడిన కల్లు గీత వృత్తిని కొనసాగిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. వృత్తిలో భాగంగా చనిపోయిన కుటుంబాల ఆర్థిక పరిస్థితి చాలా దీనంగా ఉందని తెలిపారు. బీసీ సామాజిక వర్గంలో ఉన్న గౌడ కులస్తులకు ఇప్పటివరకు ఎలాంటి రుణ సదుపాయం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు ఇచ్చే లక్ష రూపాయల సబ్సిడీ రుణాన్ని మిగతా వర్గాలతో పాటు గౌడ సామాజిక వర్గానికి ఇవ్వడంతో పాటు ఆర్థికంగా ఎదగడానికి గౌడ కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్ సంఘం మండల నాయకులు బూరుగు రాజయ్య గౌడ్ ఏడుకొండ రమేష్ గౌడ్ గోపగోని తిరుపతి గౌడ్ దేశిని రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

- పట్టించుకోని అధికారులు



హుజురాబాద్ రూరల్, జూన్ 12 (మనం న్యూస్): పట్టణంలోని ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న రోడ్డుపైన గత నెల రోజులుగా మిషన్ భగీరథకు నీళ్లు వృధాగా పోతున్నా మున్సిపల్ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు వెంట వరదలా నీరు వృధాగా పోతున్నప్పటికీ స్థానిక కౌన్సిలర్ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణాధ్యక్షులు ఎండి.అప్సర్, సీనియర్ నాయకులు అప్పల రఘుపతి, మాల మహానాడు నాయకుడు స్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సొల్లు బాబు తదితరులు నీరు వృధాగా పోతున్న ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల రోజులుగా తాగునీరు వృధాగా పోతున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు గానీ, మున్సిపల్ అధికారులు గానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు వెచ్చించి చేపట్టిన మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందకుండా రోడ్డు పాలవుతున్నా కనీస స్పందన లేకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ఈ విషయమై దృష్టి సారించి నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# కిరాణా వర్తక సంఘ లెక్కలు కొత్త కమిటీకి అప్పగించాలి




హుజురాబాద్ రూరల్, జూన్ 12 (మనం న్యూస్): హుజురాబాద్ కిరాణా వర్గక సంఘం లెక్కలు, బాధ్యతలు వెంటనే కొత్త కమిటీకి అప్పగించాలని అధ్యక్షుడు శీల రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కిరాణా వర్తక సంఘానికి ఎన్నికలు జరిగి చాలా కాలమైనప్పటికీ పాత అధ్యక్షుడైన చందా గాంధి సంఘం లెక్కలను అందులోని డబ్బులను, బాధ్యతలను తమకు ఇప్పటివరకు అప్పగించలేదన్నారు. ఈ విషయమై పలు సార్లు అడిగినప్పటికీ పట్టించుకోవడం లేదని, తానే అధ్యక్షుడినని చెప్తున్నారని, కొత్త కమిటీ ఎన్నిక చెల్లదని అంటున్నారని తెలిపారు. కిరాణా వర్తక సంఘానికి డిసిఎమ్మెస్ కాంప్లెక్సులో షెట్టర్లు ఉన్నాయని, వీటికి సంబంధించిన 6 లక్షల రూపాయల లెక్క చెప్పాల్సి ఉందని, సంబంధించిన ఆదాయం ఏం చేసారో చెప్పాల్సి ఉందన్నారు. చందా గాంధీ రాజీనామా చేసి తనకు రాజీనామా పత్రం కూడా సమర్పించారని, కొత్త కమిటీ ఎన్నికలో తనను బలపర్చారని, ఎన్నికలో ఓటు చేసారని తదనంతరమే కొత్త కమిటీ ఎన్నిక జరిగిందని స్పష్టం చేసారు. గాంధీ కంటే ముందు పనిచేసిన అధ్యక్షులు కూడా కొత్త కమిటీకి లెక్కలు, బాధ్యతలు అప్పగించారని వెల్లడించారు. కానీ చందా గాంధీ తానే అధ్యక్షుడినని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయమై హుజురాబాద్ సి ఐ కూర్చుని మాట్లాడుకోవాలని చెప్పారని అయినా పట్టించుకోకపోగా తమను దుర్భాషలాడారని వివరించారు. వెంటనే చందా గాంధి బేషరతుగా తమకు క్షమాపణలు చెప్పాలని, కొత్త కమిటీకి లెక్కలు, బాధ్యతలు అప్పగించాలని అయన డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం కార్యదర్శి శశిధర్, సభ్యులు కృష్ణమూర్తి, ప్రభాకర్, మహేష్ శ్రవణ్, సాగర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చాలి





ఆదోని, జూన్ 12, మనం న్యూస్ : ఆదోని ప్రాంతం ప్రజల ఆకాంక్ష ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం కషిచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. సోమవారం నాడు స్థానిక మునిసిపల్ పాఠశాల నందు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ని కలిశారు .ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి షాబీర్ భాష ,పిడి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. నాగరాజు, బి డి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ ,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అఖండ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదోని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తరపున ప్రభుత్వ అధికారులకు మరియు ఆదోని శాసనసభ్యులుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించి తరగతి గదులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కానీ ఒకే భవనమైన ఆదోని మహిళా జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఎందుకనగా మహిళా జూనియర్ కళాశాల నందు ఒక పూట ఇంటర్మీడియట్ మరో పూట డిగ్రీ తరగతులు నిర్వహించడం వలన ఇంటర్మీడియట్ బాలికల ఉత్తీర్ణత శాతంతో పాటు అడ్మిషన్లు తగ్గే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. అలాగే బాలికల కోసం ప్రత్యేకంగా నిర్మించిన జూనియర్ కళాశాల నందు కో ఎడ్యుకేషన్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో విద్యార్థినిలు చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోపించారు. అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఒక పూట తరగతులు నిర్వహించడం వలన బస్సు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతారని తెలియజేశారు. అరకోర వసతులతో సరైన ప్రయోగశాలు లేక డిగ్రీ విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతారని అన్నారు. దానివల్ల ప్రభుత్వ విద్య నిర్వీర్యమై విద్యార్థినిలు ప్రైవేటు కళాశాల వైపు మక్ అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. కావున ప్రభుత్వ బాలికల కళాశాల నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటును ఉపసంహరించుకుని మరోచోట డిగ్రీ తరగతులు నిర్వహించాలని ఆదోని వామపక్ష విద్యార్థి సంఘాల తరపున కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు దస్తగిరి, శివ, బసవ పిడిఎస్యు నాయకులు, కిరణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు గౌస్ పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇల్లంతకుంట, జూన్ 12 (మనం న్యూస్): ఇల్లంతకుంట మండలంలోని పలువురు లబ్ధిదారులకు వైస్ ఎంపిపి సుదగోని శ్రీనాథ్గౌడ్ సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వంతడుపుల గ్రామానికి చెందిన దురుముట్ల నర్సయ్యకు 18వేల రూపాయలు, రహీం ఖాన్ పేట గ్రామానికి చెందిన భారతమ్మకు 18వేలు, సుధాకర్ కు 30వేల రూపాయల విలువ చేసే చెక్కులను సర్పంచ్లు కట్ట వెంకట్ రెడ్డి, బిలవేణి పర్శరాములుతో కలిసి అందించా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు కట్ట వెంకట్ రెడ్డి, బిలవేణి పర్శరాములు, ఉప సర్పంచ్ బత్తిని కావ్యస్వామి, వార్డు సభ్యులు అన్నాడి నవీన్రెడ్డి, దురుముట్ల శ్రీనివాస్, నరేష్, బుచ్చిరెడ్డి నాయకులు రవి, నర్సయ్య, శ్రీకర్, మల్లయ్యలు పాల్గొన్నారు.

# కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్లో ఫీజుల అరాచకాన్ని అరికట్టండి

- ఫీజుల మోత నుండి తల్లిదండ్రులను కాపాడండి ఆర్ఏవిఎఫ్

ఆదోని, జూన్ 12, మనం న్యూస్ : ఆదోనిలోనే మున్సిపల్ హై స్కూల్ ఆవరణంలో ఆర్ ఎ వీ ఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో రంగారెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ అభ్యుదయవిద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కష్ణ కాజా మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థి తల్లిదండ్రుల నుండి వేలకు వేల ఫీజులు వసూలు చేస్తూ నిలువ దోపిడీ చేస్తున్నారు. అనీ అలాగే ఏ ఒక్క పాఠశాలలో కూడా ఫీజులబోర్డు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు అని కార్పొరేట్ పాఠశాలలు భాష్యం శ్రీ చైతన్య నారాయణలు ఒలంపియాడ్, ఈ టెక్నో, ఈ చాంప్, ఐఐటి ఏసి క్యాంపస్ల పేరుతో విద్యార్థి తల్లిదండ్రులను నిలువ దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలోనే కిడ్డీస్, అక్షర శ్రీ, నేషనల్, అమరావతి, మిల్టన్ స్కూల్ మొదలైనవి ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ అర్హత లేని ఉపాధ్యాయులతో బోధిస్తూ సరైన మౌలిక వసతులు కల్పించకుండా స్కూల్లోనే బుక్స్ బ్యాగ్స్ వెల్కమ్ కిట్టు పేరుతో అదనంగా వసుళ్ళకు పాల్పడుతున్నారు అని అన్నారు వీటి పైన విచారణ చేసి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేబడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఏ వి ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు మోహన్, ఆజామూ, వీరేంద్ర, రాజులు పాల్గొన్నారు.

# పిటిఎం మండలంలో యువకులపై దాడి

మదనపల్లి క్రైమ్, జూన్ 12, మనం న్యూస్ : భూ వివాదం కారణంగా పాత కక్షలతో ఓ యువకున్ని ఆదివారం రాత్రి ప్రత్యర్థులు రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఘటనకు సంబంధించి పిటిఎం పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పిటిఎం మండలంలోని బూసిపల్లికి చెందిన ఆనంద(24)కు అదే ఊరికి చెందిన చంటి, శివన్న, గణపతిలకు పాత కక్షలు ఉన్నాయి. అవన్ని మనసులో పెట్టుకుని ఒంటరిగా ఉన్న అనందపై ఆదివారం రాత్రి మూకుమ్మడిగా రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడిన ఆనందను స్థానికులు చికిత్స నిమిత్తం 108లో వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

# ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడండి



నంద్యాల ప్రతినిధి, జూన్ 12, మనం న్యూస్ : అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ డోన్ సమితి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా డోన్ పట్టణం లోని చిగురుమాను పేటలో ఉండే ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలని స్పందనలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్,జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ ''గత కాంగ్రెస్ గవర్నమెంట్ 1970 సంవత్సరంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద పేద ప్రజలకు స్థలాలు పంచగా మిగిలిన స్థలాన్ని నెహ్రూ పార్కు ఆ ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆ ఏరియాలో ఉన్న ప్రజలందరూ విద్యార్థులకు చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాల లేనందుకు అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి గా ఉండే కే ఈ కష్ణమూర్తి ని అడ్డగించి ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరగా ఆయన స్పందించి 5 మంది సభ్యులతో కూడిన ''శ్రీ వెంకటేశ్వర హరిజన కమిటీ ఉన్నత పాఠశాలను'' ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం ఎయిడెడ్ విద్యాసంస్థలను విలీనం చేయాలని తీర్మానం చేయగా ఆ ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటారని ఉద్దేశంతో నకిలీ రిజిష్టర్ పత్రాలను సష్టించి దాన్ని స్వాదీనం చేసుకోవాలని చూస్తున్నారు'' అని వారు అన్నారు. కావున మీరు స్పందించి ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని వారు కలెక్టర్ ని కోరారు.

# జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ



ప్యాపిలి, జూన్ 12, మనం న్యూస్ : ప్యాపలి బాలుర, బాలికల ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు పద్మా భాయ్, విజయ్ నిర్మల ఆధ్వర్యంలో సోమవారం జడ్పిటిసి బో రెడి శ్రీరాంరెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, చేతుల మీదగా విద్యా 2023 – 2024 సంవత్సరం కి సంబంధించిన రెండు జతలు దుస్తులు, పాద రక్షలు, సాక్స్, బెల్టు పాఠ్య పుస్తకాల ను పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి, ఉప సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పిల్లల తల్లిదండ్రులకు విద్య భారం కాకూడదని వైయస్ జగన్మోహన్ రెడ్డి అమ్మఒడి పథకం ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాకి డబ్బులు వేస్తున్నారని అలాగే జగనన్నవిద్య కానుక గోరుముద్ద లాంటి మంచి పథకాలను ప్రవేశపెట్టి విద్య కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని ప్రతి రోజూ ఇంటి వద్ద పాఠశాలలో చెప్పినవి చదవాలని అలా చదివేలా తల్లిదండ్రులు ఇంటి వద్ద చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రామాంజినేయులు, రమేష్, శాంతి కుమార్, మోహన్ రావ్, రాజేంద్ర, కిరణ్, శాంతి ప్రియా, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన



కొత్తపల్లి, జూన్ 12 (మనం న్యూస్): కొత్తపల్లి మండలం లోని ఆసిఫ్ నగర్లో స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తి, నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి రోజు విశ్వక్సేణ ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరుణము మొదలగు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ నేటి నుంచి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఉత్సవాలు కొ నసాగనున్నట్లు, చివరి రోజైన బుధవారం ఉదయం 6 గంటల కు శ్రీ లక్ష్మీనరసింహస్వామిస్వామి ప్రాణ ప్రతిష్ట, నవగ్రహ ప్ర తిష్ట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ మహో త్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారులు సత్య వర్ధన్, భాను వర్ధన్, సంతోష్, అనిల్ భక్తులు పాల్గొన్నారు.



# ఇది అన్యాయం..

# ఉప్పల్ వేదికగా ఒక్క మ్యాచ్ లేదు!

న్యూఢిల్లీ: క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో ఐసీసీ ప్రపంచకప్ సిద్ధమవుతోంది. భారత్ వేదికగా ఈ ఏడాది అక్టోబర్లో జరిగే వన్డే ప్రపంచ కప్పు సంబంధించిన పూర్తి షెడ్యూల్ మరికొద్ది గంటల్లో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రకటించనుంది. ఇప్పటికే ఈ మెగా టోర్నీకి సంబంధించిన డ్రాఫ్ట్ షెడ్యూల్ బయటకు వచ్చింది. ఐసీసీ ఆమోదం కోసం బీసీసీఐ వేచి చూస్తున్నట్లు బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే సోమవారం రాత్రిలోపు వన్డే ప్రపంచకప్ షెడ్యూల్ను బీసీసీఐ అధికారికంగా ప్రకటించనుంది. అక్టోబర్ 5న అహ్మదాబాద్ వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్ మధ్య జరిగే మ్యాచ్తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. ఈ టోర్నీ కోసం బీసీసీఐ 15 వేదికలను ఎంచుకుంది. హైదరాబాద్లోని ఉప్పల్ స్టేడియంతో పాటు చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్, ముంబై, నాగ్పూర్, ఢిల్లీ, లక్నో, గౌహతి, రాజ్కోట్, కోల్కతా, తిరువనంతపురం, ఇండోర్, ధర్మశాల, అహ్మదాబాద్ వేదికలు ప్రపంచకప్పు ఆతిథ్యం ఇవ్వ నున్నాయి. అయితే హైదరాబాద్లోని ఉప్పల్ స్టేడియం వేదికగా ప్రపంచకప్ మ్యాచ్లు జరిగినా.. టీమిండియా మ్యాచ్ ఒక్కటి కూడా షెడ్యూల్ చేయలేదు. ఇప్పుడు ఇదే హైదరాబాద్ అభిమానుల ను నిరాశ పరుస్తోం ది. లీగ్ దశలో టీమిండియా మొత్తం 9 మ్యాచ్లు ఆడనుండగా.. చెన్నై, ఢిల్లీ, అహ్మ దాబాద్, పుణే, ధర్మశాల, లక్నో, ముంబై, కోల్కతా, బెంగళూరు వేదికగా ఈ మ్యాచ్లు జరగనున్నాయి. హైదరాబాద్ వేదికగా అక్టోబర్ 6, 12 తేదీల్లో పాకిస్థాన్ జట్టు క్వాలిఫయర్ జట్లతో మ్యాచ్ ఆడనుంది. ఇతర దేశాల మ్యాచ్లను కూడా షెడ్యూల్ చేశారు. హైదరాబాద్లో భారత్కు సంబంధించిన మ్యాచ్ షెడ్యూల్ చేయకపోవడంపై నగర అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని హైదరాబాద్ వేదికగా భారత్ మ్యాచ్ జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. కొందరు నెటిజన్లు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్కు సోషల్ మీడియా వేదికగా స్పెషల్ రిక్వెస్ట్ చేస్తున్నారు. 2011 వన్డే ప్రపంచకప్ సమయంలోనూ హైదరాబాద్కు అన్యాయం చేశారని, అప్పుడు కూడా భారత్ మ్యాచ్లను కేటాయించలేదని ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

# వన్డే ప్రపంచకప్‌లోనూ మూడు ఫైనల్స్ పెట్టమంటావా?

## రోహిత్ శర్మకు హర్భజన్ సింగ్ చురకలు!



న్యూఢిల్లీ: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్ బెస్టాఫ్ త్రీ ఫార్మాట్లో నిర్వహించాలని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చేసిన ప్రతిపాదనపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్తో పాటు భారత దిగ్గజ ఆటగాళ్లు హర్భజన్ సింగ్, సునీల్ గవాస్కర్ కూడా రోహిత్ ప్రతిపాదనను తప్పు బట్టారు. బెస్టాఫ్ త్రీ గురించి మాట్లాడేవారు భవిష్యత్తులో బెస్ట్ ఆఫ్ ఫైవ్ ఆడించాలని డిమాండ్ చేస్తారని సునీల్ గవాస్కర్ వ్యంగ్యస్త్రాలు సంధించగా.. వన్డే ఫైనల్ను కూడా బెస్ట్ ఆఫ్ త్రీ ఫార్మాట్లో ఆడించాలా? అని హర్భజన్ సింగ్ ప్రశ్నించాడు. 'డబ్ల్యూటీసీ ఫైనల్ను బెస్ట్ ఆఫ్ త్రీ ఫార్మాట్లో ఆడించాలంటున్న రోహిత్కు నా సూటి ప్రశ్న ఏంటంటే..? వన్డే ప్రపంచకప్ ఫైనల్లో కూడా మూడు మ్యాచ్లు ఆడించాలా? ఐపీఎల్లో కూడా ఒక ఫైనలే ఉంటుంది కదా..? ఒకవేళ ఇప్పుడు టీమిండియా స్థానంలో న్యూజిలాండ్, ఇంగ్లాండ్ జట్లే ఉండి ఉంటే రోహిత్ శర్మ ఈ ప్రతిపాదన చేసేవాడా? నాకు తెలిసి ఇలా మాట్లాడేవాడు కాదు. అప్పుడు ఒక్క ఫైనల్ మాత్రమే చాలు అనేవాడు. 50 ఓవర్ల ఫార్మాట్తో పాటు టెస్ట్ ఛాంపియన్షిప్లోనూ ఒకటే ఫైనల్ ఉంటుంది. టెన్నిస్, ఫుట్బాల్ వంటి మెగా ఈవెం ట్లలో కూడా ఒకటే ఫైనల్ ఆడిస్తారు. ద్వైపాక్షిక సిరీస్లో బెస్టాఫ్ త్రీ కాకపోతే బెస్టాఫ్ ఫైవ్ కూడా ఆడవచ్చు. కానీ ఐసీసీ ఫైనల్ అంటే ఒక్కటే ఉండాలి. ఒక్క టెస్టు మ్యాచ్ చూసేందుకే జనాలు ఆసక్తి చూపించడం లేదు. అలాంటిది మూడు మ్యాచ్లు ఎవరు చూస్తారు?'అని హర్భజన్ సింగ్ అన్నాడు. ప్యాట్ కమిన్స్ సైతం రోహిత్ ప్రతిపాదనపై వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. 'మేం ఇప్పటికే డబ్ల్యూటీసీ ట్రోఫీని గెలుచుకున్నాం. డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ను 3 మ్యాచ్ల సిరీస్తో కాకపోతే 16 మ్యాచ్ల సిరీస్తో నిర్వహిం చమనండి. ఒలింపిక్స్ ఫైనల్లో కూడా ఒకే మ్యాచ్తోనే ఆటగాళ్లు పతకాలు సాధిస్తారు. 'అని కమిన్స్ చెప్పు కొచ్చాడు. అయితే డబ్ల్యూటీసీ ఫైనల్ను మూడు మ్యాచ్ల సిరీస్ ఫార్మాట్లో నిర్వహించాలనే ప్రతిపాదన రావడం ఇదే తొలిసారి కాదు. డబ్ల్యూటీసీ 2019–21 ఫైనల్లో న్యూజి లాండ్ చేతిలో టీమిండియా ఓడిన తర్వాత అప్పటి కెప్టెన్ విరాట్ కోహ్లీ, రవి శాస్త్రి ఇవే వ్యాఖ్యలు చేశారు. కానీ ఐసీసీ పట్టించుకోలేదు. ఆ దిశగా బీసీసీఐ కూడా ఒత్తిడి చేయలేదు. దాంతో అంతా మరిచిపోయారు.

# హెడ్ కోచ్‌గా అలా మాట్లాడేందుకు సిగ్గుండాలి రాహుల్!

లండన్: టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవ్పి దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. డబ్ల్యూటీసీ ఫైనల్లో భారత ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని రాహుల్ ద్రవిడ్ వ్యాఖ్యానించడాన్ని గవాస్కర్ తప్పుబట్టాడు.జట్టు ప్రధాన కోచ్గా ఉండి ఇంత నిర్లక్ష్యంగా ఎలా మాట్లాడుతారని మండిపడ్డాడు.టీమిండియా వైఫల్యంలో హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్ పాత్ర కూడా ఉందని, ఇలా మాట్లాడేందుకు సిగ్గుండాలని గవాస్కర్ ఘాటుగా విమర్శించాడు.టీమిండియా ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని, విదేశాల్లో భారత బ్యాటర్ల యావరేజ్ తగ్గడం కొత్తేం కాదని, ఇతర జట్ల బ్యాటర్లు కూడా ఇలానే విఫలమవుతున్నారని ద్రవిడ్ తెలిపాడు. మ్యాచ్ అనంతరం గంగూలీతో మాట్లాడుతూ ద్రవిడ్ ఓటమికి గల కారణాలు వెల్లడించాడు. 'ఫైనల్ మ్యాచ్లో వెనుకబడ్డాం. ఐదు రోజుల పాటు మా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చలేకపోయాం. ఓవల్లో భారీ లక్ష్యాన్ని చేధించడం కష్టం. బౌలింగ్ నిరాశ పరిచింది. పరుగులు ధారళంగా ఇచ్చేశాం. బ్యాటింగ్లో షాట్ సెలెక్షన్ సరిగ్గా లేదు. అనుభవం ఉన్న ఆటగాళ్లు కూడా రాణించలేకపోయారు.'అని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు.అయితే ఈ వ్యాఖ్యలపై గవాస్కర్ ఫైర్ అయ్యాడు. 'ఇతర దేశాల బ్యాటర్ల యావరేజ్ మనకు ఎందుకు? టీమిండియా గురించి మాట్లాడుకుంటున్నాం. విదేశాల్లో భారత బ్యాటర్లు దారుణంగా విఫలమవుతున్నారు. ఇది జట్టు ఓటమికి కారణం అవుతోంది. విదేశాల్లో బౌలర్లు సత్తా చాటినా బ్యాటర్లు మాత్రం విఫలమవుతున్నారు. భారత్లో చెలరేగుతున్న బ్యాటర్లు.. విదేశాల్లో మాత్రం పరుగులు చేయలేకపోతున్నారు.ఈ విషయాన్ని సీరియస్గా తీసుకోవాలి. లేకుంటే టీమిండియాకు తీరని నష్టం జరుగుతోంది. విమర్శలకు ఎవరూ అతీతులు కాదు. నేను ఆడుతున్న సమయంలోనూ విమర్శలను ఎదుర్కొన్నాను. వాటిని స్వీకరించే గుణం ఉండటం చాలా ముఖ్యం. టీమిండియా తాజా ఓటమితోనైనా హెడ్ కోచ్తో పాటు డ్రెస్సింగ్ రూమ్లో మార్పు రావాలి.

మనం సినిమా
manamcinema

## 'గూఢచారి 2' తర్వాత అటువంటి మూవీ చేస్తున్నా – అడివి శేష్

ఐదేళ్ల క్రితం రిలీజ్ అయి సూపర్ హిట్ కొట్టిన స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ గూఢచారి. అడివిశేష్ కథానాయకుడిగా రూపొందిన ఆ మూవీకి సీక్వెల్ గా ప్రస్తుతం గూఢచారి 2 తెరకెక్కుతోంది. ఇటీవల ఈ మూవీ యొక్క ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేయగా అది అందరినీ ఆకట్టుకుంది. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ పై అందరిలో మంచి అంచనాలు ఉన్నాయి. మొదటి భాగాన్ని మించేలా మరింత అద్భుతమైన యాక్షన్ థ్రిల్లింగ్ అంశాలతో ఈ మూవీ రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీకి అడివిశేష్ స్వయంగా కథని అందిస్తున్నారు. అయితే విషయం ఏమిటంటే, ఈ మూవీ అనంతరం తాను ఒక మంచి లవ్ స్టోరీ మూవీ చేయనున్నట్లు తాజాగా తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ప్రేక్షకాభిమానులకు తెలిపారు హీరో అడివి శేష్. మొత్తంగా తమ అభిమాన నటుడి నుండి తదుపరి లవ్ స్టోరీ మూవీ రానుండడంతో పలువురు అడివి శేష్ అభిమానులతో పాటు ఆడియన్స్ సైతం ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా లో కామెంట్స్ చేస్తున్నారు. కాగా ఈ మూవీ గురించిన వివరాలు త్వరలో అధికారికంగా తెలియచేస్తాను అంటూ అడివిశేష్ పోస్ట్ చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.





**టాలీవుడ్ పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా కృతి సనన్ హీరోయిన్ గా ఓం రౌత్ దర్శకతంలో తెరకెక్కిన లేటెస్ట్ భారీ మైథలాజికల్ జానర్ మూవీ ఆదిపురుష్. టి సిరీస్ ఫిలిమ్స్, రిట్రో ఫైల్స్ సంస్థల పై అత్యంత భారీ వ్యయంతో నిర్మితం అయిన ఈ మూవీ నుండి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు అన్ని కూడా ఆడియన్స్ని ప్రభాస్ ఫ్యాన్స్ని ఎంతో ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి. ప్రభాస్ రాఘవగా, కృతి జానకిగా అలానే సైఫ్ ఆలీ ఖాన్ లంకేశ్ గా నటిస్తున్న ఈ మూవీ జూన్ 16న గ్రాండ్ లెవెల్లో అత్యధిక థియేటర్స్ లో విడుదల కానుంది. విషయం ఏమిటంటే, ఇప్పటికే కొందరు సినీ ప్రముఖులు ఆదిపురుష్ మూవీ యొక్క కొన్ని వేల టికెట్స్ కొనుగోలు చేసి పలువురు ఆనాధలు, వృద్ధులు, స్కూల్ విద్యార్థులకు ఉచితంగా మూవీ చూసే అవకాశం కల్పించనున్నారు. తాజాగా టాలీవుడ్ యంగ్ హీరో మంచు మనోజ్ మరియు ఆయన సతీమణి భూమా మౌనికా రెడ్డి కలిసి రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు అనాధ శరణాలయాల్లోని 2500 మంది అనాధల కోసం టికెట్లు కొనుగోలు చేసి వారికి ఉచితంగా ఆదిపురుష్ మూవీని చూసే అవకాశం కల్పిస్తున్నట్లు కొద్దిసేపటి క్రితం అధికారికంగా ప్రకటించారు. కాగా ఇది మన అందరి సినిమా అని, ఇంతగొప్ప సినిమాని అందరికీ చేరువ చేయాలనేది తమ వంతు తపన అని అన్నారు మంచు మనోజ్.**



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో ఓ మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ టైటిల్ దేవర అంటూ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. దీంతో ఈ పై మరింత హైప్ క్రియేట్ అయ్యింది. సముద్రం మధ్యలో చేతిలో గొడ్డలి పట్టుకుని సీరియస్ లుక్‌లో కనిపిస్తున్న తారక్ లుక్ అంచనాలను తారాస్థాయికి చేర్చింది. ఇక ఇందులో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానా యికగా నటిస్తోంది. ఈ తో తెలుగుతెరకు పరిచయం కాబోతుంది జాన్వీ. అలాగే ఈ లో ప్రతి నాయకుడిగా బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నారు. ఇటీవలే సెట్ లో అడుగుపెట్టారు సైఫ్.ఈ కు సంబంధించిన అప్డేట్స్ ఎప్పటికప్పుడు నెట్టింట వైరలవుతుండగా.. తాజాగా ఇప్పుడు క్రేజీ న్యూస్ ఫిల్మ్ సర్కిల్లో వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ లో జాన్వీ కపూర్.. విలన్ పాత్రలో నటిస్తోన్న సైఫ్ అలీఖాన్ కు సవతి కూతురిగా నటిస్తోందని తెలుస్తోంది. పైగా జాన్వీ కపూర్, ఎన్టీఆర్ పాత్రను ట్రాప్ చేయడానికి ఆమె ఓ మత్స్య కారునిగా తారక్ కు దగ్గర అవుతుందని అంటున్నారు. మరీ ఇందులో ఎంతవరకు నిజముం దనేది చూడాలి. పాన్ ఇండియా లెవల్లో భారీ బడ్జెట్‌తో ఈ ను నిర్మిస్తున్నారు. ఇక ఎప్పటినుంచో తారక్ సరసన నటించాలని కలలు కన్న జాన్వీకి వరించిన ఈ అవకాశాన్ని ఆమె సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది. అందుకు ఈ కు జాన్వీ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఈ కోసం లెంగ్తీ షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు కొరటాల. అంతేకాకుండా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. అంతేకాకుండా ఇందులో తారక్ లుక్ అదిరిపోతుందని.. పూర్తిగా మాస్ లుక్ లో కనిపించను న్నట్లు టాక్. ఆచార్య డిజాస్టర్ తర్వాత తారక్ నటిస్తోన్న కావడంతో ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలని భారీగానే ప్లాన్ చేస్తున్నారట కొరటాల.

## సైఫ్ అలీఖాన్ కూతురిగా జాన్వీ కపూర్ ?

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.